

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



## భవిష్యత్‌కు భరోసా



### టీడీపీ అధికారంలోకి వచ్చాక భవిష్యత్‌కు గ్యారెంటీ పేరుతో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన పథకాలు..

1




**మహాశక్తి పథకం**

ఎ) ఆడబిడ్డ నిధి: 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500 ఏడాదికి రూ.18 వేలు, 5 ఏళ్లకు రూ.90 వేలు

బి) తల్లికి వందనం: ప్రతి తల్లికి ఏడాదికి రూ.15 వేలు

సి) దీపం పథకం: ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం

డి) ఉచిత ప్రయాణం: మహిళలకు ఉచిత ప్రయాణం

2



**యువగళం**

ఎ) యువగళం విన్నాం - 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు

బి) యువగళం నిధి కింద నెలకు రూ.3000

3



**అన్నదాత**

అన్నదాతకు ఏడాదికి రూ. 20 వేలు.

4



**రాష్ట్రంలో ఇంటింటికి మంచినీరు**

5



**బిసిలకు రక్షణ చట్టం**

6



**పూర్ టు రిచ్**

పేదలను సంపన్నులు చేస్తాం- ఆదాయం రెట్టింపు చేస్తాం.



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

Voice of the leader

అధికారానికి సరైన నిర్వచనం మానవసేవే అని నమ్మి, ఆచరించిన రాజకీయ నాయకుడు ఎన్టీఆర్. పేదరికం విధిరాత కాదని, పాలనా లోపమని, చిత్తశుద్ధి ఉంటే పేదరిక నిర్మూలన సాధ్యమే అని తన సంక్షేమ పాలనతో నిరూపించిన అసలు సిసలైన మానవతావాది ఎన్టీఆర్. ఎన్టీఆర్ శతజయంతి వేళ ఆ మహానుభావుని ఆశయాలను స్మరించుకుందాం.

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


# తెలుగునేలపై 'పసుపు' కుంభమేళా



గోదావరి తీరంలో ఎగసిపడ్డ పసుపు కెరటం
జనసంద్రంగా మారిన రాజమహేంద్రవరం
హెూరుగాలి, జోరువానలోనూ కదలని జనం
ప్రాంగణం నిండిపోవటంతో వేలాదిమంది బయటనే నిలిచిన వైనం

క్రమశిక్షణకు ప్రతీకగా నిలిచిన మహానాడు
కిలోమీటర్ల పొడవునా జాతీయ రహదారిపై నిలిచిన ట్రాఫిక్
లక్షలమందికి అసౌకర్యం కలుగకుండా పకడ్బందీ ఏర్పాట్లు
లక్షలాది మందికి రెండు రోజుల పాటు అల్పాహారం, భోజనం ఏర్పాటు

2లో

## 'చంద్రన్న' సంధించిన సంక్షేమాస్త్రం

మహానాడు వేదికగా టిడిపి ఎన్నికల శంఖారావం



6 పథకాలతో టిడిపి మినీ మ్యానిఫెస్టో
ప్రకటించిన చంద్రబాబు
మహాశక్తి పథకం ద్వారా 18 నుంచి 59 సంవత్సరాల
మధ్య మహిళలకు నెలకు రూ.1,500 లు
తల్లి వందనం పథకం ద్వారా ప్రతి బిడ్డకు
ఏడాదికి రూ. 15 వేలు.
బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం
యువగళం ద్వారా 5 ఏళ్లలో 20లక్షల ఉద్యోగాలు
నెలకు రూ. 3 వేల నిరుద్యోగభృతి
అన్నదాత పథకం క్రింద ఒక్కో రైతుకు
ఏడాదికి రూ. 20వేలు
ఇంటింటికి మంచినీరు
బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం
పేదల్ని ధనికులు చేసేందుకు రిచ్ టు పూర్

రాజమహేంద్రవరం మహానాడు వేదికగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల శంఖారావం పూరించారు. ఎన్టీఆర్ శతజయంతి వేడుకలతో పాటు ఆదివారం జరిగిన తెలుగుదేశం పార్టీ మహానాడులో లక్షలాదిమంది ప్రజానీకాన్ని ఉద్దేశించి చంద్రబాబు ఉద్వేగభరిత ప్రసంగం చేశారు. మహానాడు వేదికగా IIIలో

## పేదరికం లేని రాష్ట్రమే నా అజెండా

నారా లోకేష్ వెల్లడి



సైకోని ప్యాలెస్ లో పెట్టి పర్మనెంట్ గా తాళం వేద్దాం
టిడిపి కార్యకర్తలను ఇబ్బంది పెట్టినవారిని వదలను
కార్యకర్తల సంక్షేమం కోసం రూ.150 కోట్లు
ఖర్చుచేసిన ఏకైక పార్టీ టిడిపి
పాదయాత్రలో సవాల్ చేస్తే సమాధానం
చెప్పలేక పారిపోయారు
దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసింది ఎన్టీఆర్
మహానాడు బహిరంగ సభలో వైసీపీ పై
నిప్పులు చెరిగిన లోకేష్

Iలో

చైతన్యరథం

# తెలుగునేలపై 'పసుపు' కుంభమేళా

తెలుగుదేశం పార్టీ రాజమహేంద్రవరంలో నిర్వహించిన మహానాడు తెలుగుజాతి సత్తాని చాటింది. నేల ఈనిందా? ఆకాశానికి చిల్లు పడిందా? అన్న రీతిలో పోటెత్తిన జనసందోహంతో రెండు రోజులపాటు జరిగిన మహానాడు ఆదివారం సాయంత్రం బహిరంగసభతో ముగిసింది. నాలుగుదశాబ్దాల తెలుగుదేశం పార్టీ ప్రస్థానంలో ఇప్పటివరకు జరిగిన మహానాడులు అన్నింటినీ తలదన్నేలా రాజమహేంద్రవరం మహానాడు చరిత్ర సృష్టించింది. పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు శతజయంతి వేడుక సైతం కలిసి రావటంతో మహానాడు తెలుగుజాతికే పండుగలా మారింది. ఒక బ్రహ్మోత్సవంలా ప్రారంభమయిన మహానాడు ముగింపు దశకు చేరుకునేటప్పటికి కుంభమేళాను తలపించింది. గోదావరి పరవళ్ళని మించి తీరంలో జనకెరటం ఎగసిపడింది. రాజమహేంద్రవరం నగరంతో పాటు, అక్కడకు దారితీసే రహదారులన్నీ పసుపుమయం అయ్యాయి. జాతీయరహదారి జనప్రవాహం తో నిండిపోయింది. మహానాడు సభాప్రాంగణం లక్షలాది జనసందోహంతో నిండిపోయింది. సభప్రాంగణంలో జాగా లేకపోవటంతో బయటనే లక్షలాది మంది నిలిచిపోయారు. దేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా తెలుగుజాతి సత్తా ఈ మహానాడుతో ప్రస్ఫుటం అయింది. మహానాడు కుంభమేళా క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచింది. సభకు హాజరైన ప్రతి ఒక్కరిలోనూ తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాలన్న కసి, పట్టుదల కానవచ్చింది. మహానాడు ఏర్పాట్లు ప్రారంభం అయినానాటినుంచే అధికార పార్టీ వివిధ రూపాలలో అడ్డంకులు సృష్టించటం, కవ్వింపు చర్యలకు పాల్పడటంతో టిడిపి శ్రేణుల్లో పట్టుదల రెట్టింపు అయింది. అదే స్ఫూర్తితో మహానాడుకు పసుపుసైన్యం కదం తొక్కింది. బహిరంగసభ ప్రారంభానికి ముందు పెనుగాలులు వీచి కొన్ని కటౌట్ లు కూలిపోయాయి. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తో పాటు సీనియర్ నాయకులు అశోక్ గజపతిరాజు, పయ్యావుల కేశవ్, అయ్యన్నపాత్రుడు, చినరాజప్ప వంటి వారు వున్న వి ఐపి టెన్త్ పై ఒక కటౌట్ ఒరిగిపోవటంతో ఆ టెన్త్ నెలకూలింది. అయితే అంతకుముందే ఆ టెంట్ లో వున్న వారంతా బయటకు రావటంతో ప్రమాదం తప్పింది. అయితే కొద్దిసేపటికే గాలులు తగ్గి జోరువాన ప్రారంభం అయింది. జోరు వాన కురుస్తున్నప్పటికి సభాప్రాంగణంలో వున్న వారు తడుస్తూనే, కొంతమంది కుర్చీలు తలలపై పెట్టుకొని నాయకుల ప్రసంగాలు విన్నారు. ప్రజానీకంలో నెలకొని వున్న కసి, పట్టుదలకు ఇది నిదర్శనం. మహానాడుకు హాజరైన జనసందోహాన్ని అదుపు చేయటం సాధ్యంకాక పోలీసులు సైతం ఒకదశలో చేతులెత్తేసిన పరిస్థితి నెలకొంది. మహానాడు కు ప్రభుత్వం ఆర్టీసీ బస్సులు కేటాయించకపోవటంతో పాటు ప్రయివేటు స్కూల్ యాజమాన్యాలనుంచి సైతం బస్సులు ఇవ్వనీయకుండా చేయటంతో కార్యకర్తలలో మరింత పాటుదల పెరిగింది. ఎక్కువమంది సొంత వాహనాలను ఏర్పాటు చేసుకొని మహానాడు ప్రాంగణానికి తరలివచ్చారు. దీంతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ జామ్ ఆయింది. విశాఖ వైపు నుంచి వచ్చే వాహనాలు అనకాపల్లి వరకు, ఏలూరు వైపు నుంచి వచ్చే వాహనాలకు విజయవాడ వరకు ట్రాఫిక్ తిప్పలు తప్పలేదు. మహానాడుకు హాజరుకావల్సిన వేలాదిమంది ఆ వాహనాలలోనే చిక్కుకుపోయారు. మహానాడుకు హాజరయ్యే వారికి ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా పార్టీ శ్రేణులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశాయి. మహానాడులో ఏర్పాట్లను వివిధ విభాగాలుగా విభజించి, ప్రతిదానికి కొంతమంది నాయకులతో కమిటీలు ఏర్పాటు చేశారు. ఆయా కమిటీల పనితీరును పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చేన్నాయుడు స్వయంగా పర్యవేక్షించారు. వేలాదిమంది టిడిపి కార్యకర్తలు రేయింబవళ్లు కష్టపడి ఏర్పాట్లు పూర్తిచేశారు. రెండురోజుల పాటు మహానాడుకు హాజరైన వారికి ఆహారం, త్రాగునీరు, మజ్జిగ నిరంతరం అందుబాటులో వుంచారు. లక్షలాదిమందికి ఘుమఘుమలాడే గోదావరి వంటకాల రుచులు రుచిచూపించారు.








# పేదరికం లేని రాష్ట్రమే నా అజెండా





పేదరికం లేని రాష్ట్రం చూడాలి అన్నది మీ లోకేష్ సింగిల్ పాయింట్ ఎజెండా అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. పేదలు ఎప్పటికీ పేదరికం లో ఉండాలి అనేది సైకో జగన్ కోరిక అన్నారు. రాజారెడ్డి రాజ్యాంగాన్ని ఉరి తీసి భూమిలో పాతేద్దాం. సైకో ని



ప్యాలస్ లో పెట్టి పర్మినెంట్ గా తాళం వేద్దాం. సైకో పోవాలి. సైకిల్ రావాలి అని లోకేష్ పిలుపునిచ్చారు.
రాజమహేంద్రవరం లో శనివారం సాయంత్రం జరిగిన మహానాడు ముగింపు బహిరంగ సభలో లోకేష్ స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. లోకేష్ తన ప్రసంగంలో అధికార పార్టీ పై నిప్పులు చెరిగారు. కార్యకర్తకు కష్టం వస్తే మీ లోకేష్ ఆగడు. కార్యకర్త ఇబ్బందుల్లో ఉంటే సైకో జగన్ స్పందించడు. నా కార్యకర్తల్ని ఇబ్బంది పెట్టిన ఏ ఒక్కడిని వదిలి పెట్టను అమలాపురంలో ఉన్నా అమెరికాలో ఉన్నా పట్టుకొచ్చి లోపలేస్తా అని హెచ్చరించారు. పోరాటం మన పసుపు సైన్యం బ్లడ్ లో ఉంది. ప్రతిపక్షంలో పోరాడిన ప్రతి కార్యకర్త బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. పెద్ద పెద్ద సైకోలనే ఫుట్ బాల్ ఆడిన పార్టీ టిడిపి. పిల్ల సైకో ఒక లెక్కా? అన్నారు. విద్య, వైద్యం, ఆర్థిక సహాయం దేశంలో కార్యకర్తల సంక్షేమం కోసం రూ.150 కోట్లు ఖర్చు చేసిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని పేర్కొన్నారు. యువగళం పాదయాత్ర అడ్డుకోవడానికి సైకో జగన్ రాజారెడ్డి రాజ్యాంగం ప్రయోగించాడు. నేను అంబేద్కర్ గారి రాజ్యాంగంతో సమాధానం చెప్పాను. నేను ముందే చెప్పాను సాగనిస్తే పాదయాత్ర అడ్డుకుంటే దండయాత్ర అని. పెద్దిరెడ్డి నుండి పెద్దారెడ్డి వరకూ నన్ను అడ్డుకుంటాం అని ఛాలెంజ్ చేసారు. అందరికి ఒకటే సమాధానం ఫ్లూటు జింక ముందు ఊదు. సింహం ముందు కాదు. ఎవడు వస్తాడో రండి తగ్గేదేలే అంటే అంతా పారిపోయారు అని లోకేష్ ఎద్దేవా చేశారు. రాజమహేంద్రవరం పేరులోనే రాజసం ఉంది. గోదావరి నీళ్ల ఎంత స్వచ్ఛంగా ఉంటాయో ఇక్కడ ప్రజల మనస్సు అంత స్వచ్ఛంగా ఉంటుంది. గోదారోళ్ల యటకారం, మమకారం రెండూ సూపర్ అని లోకేష్ వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పార్టీ పేరు చెబితే పౌరుషం, పసుపు జెండా చూస్తే పూనకం. తెలుగుదేశం పార్టీ కంచుకోటకు కాపలా కాస్తున్న పసుపు సైన్యానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను అని చెప్పారు. తెలుగు జాతిని ప్రపంచానికి పరిచయం చేసిన మూడు అక్షరాల పేరు ఎన్టీఆర్. రాముడైనా, కృష్ణుడైనా, రావణుడైనా అది ఎన్టీఆర్. కష్టం వస్తే ప్రజల కన్నీరు తుడిచింది ఎన్టీఆర్. ఢిల్లీకి తెలుగోడి పవర్ చూపించింది ఎన్టీఆర్. ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రాజకీయ, ఆర్థిక స్వాతంత్ర్యం ఇచ్చింది ఎన్టీఆర్. రూ.2 కే కిలో బియ్యం, పక్కా ఇళ్లు, జనతా వస్త్రాలు, మధ్యాహ్న భోజన పథకం ఇలా సంక్షేమాన్ని దేశానికి పరిచయం చేసింది ఎన్టీఆర్. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించి అన్నగారు అయ్యారు ఎన్టీఆర్ అని లోకేష్ వివరించారు. పార్టీ పెట్టడానికి హిస్టరీ ఉండాలి. పార్టీ నడపడానికి క్యాలిబర్ ఉండాలి. తెలుగుదేశం పార్టీ పెట్టిన ఎన్టీఆర్ గారికి హిస్టరీ ఉంది. పార్టీని నడుపుతున్న బాబు గారికి క్యాలిబర్ ఉంది అని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ని ప్రపంచ పటంలో పెట్టింది చంద్రన్న. హైటెక్ సిటీతో చరిత్ర సృష్టించింది చంద్రన్న. కియా, హెచ్సిఎల్, ఫ్యాక్స్ కాన్, టీసీఎల్ లాంటి ఎన్నో కంపెనీలు తీసుకొచ్చి అభివృద్ధికి అర్థం చెప్పారు చంద్రన్న. చంద్రన్న భీమా, పండుగ కానుకలు, పెళ్లి కానుక, రైతు రుణమాఫీ, పసుపు కుంకుమ లాంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టింది. అన్న క్యాంటిన్ తో పేదవాడికి అన్నం పెట్టింది మన చంద్రన్న అని లోకేష్ వివరించారు.

తెలుగుదేశం పార్టీ, మన అధినేతల రికార్డులు కొట్టే మగాడు పుట్టలేదు, పుట్టడు అని లోకేష్ వెల్లడించారు. టిడిపి అంటే తెలుగు వారు గర్వంతో మీసం మెలేసే పార్టీ. వైసిపి అంటే తెలుగు వారు తలదించుకునే పార్టీ. టిడిపి అంటే ఘన చరిత్ర ఉన్న పార్టీ. వైసిపి అంటే గలీజు పార్టీ. మనది సైకిల్ పాలన...వైసిపి ది సైకో పాలన. మన చంద్రన్న శ్రీరాముడు. జగన్ సైకో. చంద్రన్న ది అభివృద్ధి. జగన్ ది అవినీతి. చంద్రన్న విజనరీ. జగన్ ప్రిజనరి. చంద్రన్న నిలబెడితే. జగన్ పడగొడతాడు. చంద్రన్న హీరో. జగన్ జీరో అని లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఒక్క ఛాన్స్ అంటూ జగన్ సాఫ్ట్ గా నటించాడు. సీఎం అయిన తరువాత సైకో గా మారిపోయాడు. అందుకే స్వీట్ గా సైకో జగన్ అని పేరు పెట్టానన్నారు. నాలుగేళ్ళలో మనం పీకింది ఏంటి అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారని నాలుగేళ్ల తరువాత అపాయింట్మెంట్ ఇచ్చిన ఒక ఎమ్మెల్యే కలిసినప్పుడు సైకో జగన్ ని అడిగితే ఏం చెప్పాడో తెలుసా? ప్రజా వేదిక పీకా. పేదల ఇళ్లు పీకా, టిడిపి నాయకుల ఇళ్లు పీకా, ఓవర్ ఆల్ గా రాష్ట్రాన్ని పీక్కు తిన్నానని అని చెప్పాడట అని లోకేష్ ఎద్దేవ చేశారు. ఒక్క ఛాన్స్ ఇచ్చి 151 సీట్లు ఇస్తే సైకో జగన్ దేశంలోనే ధనిక సీఎం అయ్యాడు. పైగా పేదవాడ్ని అంటూ బీద అరుపులు అరుస్తున్నాడు అని విమర్శించారు. లక్ష కోట్లు ఆస్తి ఉన్నవాడు పేదవాడా? లక్ష రూపాయల చెప్పులు వేసుకునే వాడు పేదవాడా? వెయ్యి రూపాయల వాటర్ బాటిల్ తాగేవాడు పేదవాడా? బెంగుళూరులో ప్యాలస్, హైదరాబాద్ లో ప్యాలస్, తాడేపల్లి లో ప్యాలస్, ఇడుపులపాయలో ప్యాలస్, ఇప్పుడు వైజాగ్ లో మరో ప్యాలస్ కడుతున్నాడు. ఇన్ని ప్యాలస్ లు ఉన్నవాడు పేదవాడా? సిమెంట్ కంపెనీలు, పవర్ ప్లాంట్లు, సొంత టివి, ఛానల్ ఉన్నవాడు పేదవాడా? అని లోకేష్ ప్రశ్నించారు. సైకో జగన్ చిన్నప్పుడు చాక్లెట్ దొంగ. పెద్దయినా బుద్ధి మారలేదు. ఇప్పుడు బడా చోర్ గా మారాడు అని ఆరోపించారు. పేదల జేబులో డబ్బులు కొట్టేస్తున్నాడు జగన్. ఎలా కొట్టేస్తున్నాడో తెలుసా? విద్యుత్ ఛార్జీలు 8 సార్లు బాదుడే బాదుడు, ఆర్టీసీ బస్ ఛార్జీలు 3 సార్లు బాదుడే బాదుడు, ఇంటి పన్ను బాదుడే బాదుడు, చెత్త పన్ను బాదుడే బాదుడు. పెట్రోల్, డీజిల్ ధరలు బాదుడే బాదుడు. నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు. సైకో జగన్ కి పబ్లిసిటీ పీక్. మ్యాటర్ వీక్. ప్రతి ఇంటికి జగన్ స్టికర్ అతికిస్తున్నారు. కరెంట్ బిల్లు, ఆర్టీసీ టికెట్, చెత్త పన్ను, పెట్రోల్, డీజిల్ బిల్లు పై నీ బొమ్మ వేసుకునే దమ్ముందా సైకో



జగన్? సైకో జగన్ రాక్షసుడు. పేదల ఆకలి అరుపులు ఆయనకి ఆనందాన్నిఇస్తాయి. అందుకే అన్న క్యాంటిన్ కట్, పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్, చంద్రన్న భీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయింబర్స్మెంట్ కట్, 6 లక్షల పెన్షన్లు కట్ అని లోకేష్ ధ్వజమెత్తారు.

సైకో జగన్ కి పరిపాలన చేత కాదు కానీ అతనో మంచి పెయింటర్. పేదలకు ఇళ్లు కట్టలేని జగన్

11లో

# పేదరికం లేని రాష్ట్రమే నా అజెండా

(I వ పేజి తరువాయి)

మన చంద్రన్న కట్టిన టిడ్కో ఇళ్లకు వైసిపి రంగులు వేస్తున్నాడు అని లోకేష్ విమర్శించారు. టిడిపిది పక్కా ఇళ్ల పాలసీ. వైసిపి ది గుడిసెల పాలసీ. మన చంద్రన్న అద్భుతమైన టిడ్కో ఇళ్లు కట్టారు. ఇంకో ముప్పై ఏళ్లు అయినా ఆ ఇళ్లు చెక్కు చెదరవు. సైకో జగన్ సెంటు స్థలాలు ఇచ్చి చేతులు ఎత్తేసాడు. సెంటు స్థలాల స్కీం పెద్ద స్కాం. రైతుల దగ్గర తక్కువ ధరకు కొని ప్రభుత్వానికి ఎక్కువ రేటుకి అమ్మి 7 వేల కోట్లు కొట్టేసారు వైసిపి నేతలు. పేదవాళ్లు శాశ్వతంగా అప్పుల్లో కూరుకుపోవడమే ఈ సెంటు స్థలాల స్కీమ్. ఎన్నికల ముందు ఇళ్లు నేనే కడతా అన్న సైకో జగన్ ఇప్పుడు అప్పు చేసి ఇళ్లు కట్టండి లేకపోతే స్థలం వెనక్కి ఇవ్వండి అని బెదిరిస్తున్నాడు అని ఆరోపించారు. ఒక పేదవాడు రెండు రూపాయల వడ్డీకి 10 లక్షలు అప్పు తెచ్చి ఇళ్లు కట్టగలడా? కడితే ఆ అప్పు తీర్చగలడా? ఆ %ళి%పేద కుటుంబం జీవితం మొత్తం కష్టపడినా అప్పు తీరదు. వాళ్లు శాశ్వతంగా అప్పుల్లో కూరుకుపోతారు. ఈ స్కాంలో ఇంకో ట్విస్ట్ గురించి చెప్పనా? ఇళ్లు కట్టుకునే స్థోమత లేని వారి పట్టాలు వైసిపి నేతలు కొట్టేస్తున్నారు.సైకో జగన్ పాలనలో యువత, మహిళలు, వృద్ధులు, రైతులు, కార్మికులు, ఉద్యోగస్తులు అందరూ బాధితులేనన్నారు.

ప్రజా సమస్యలు తెలుసుకోవాలి, ప్రజల తరపున పోరాడాలి అని నేను యువగళం పాదయాత్ర మొదలు పెట్టాను. నాకు 40 ఏళ్ళు. ఈ సలబై ఏళ్ళు ఒక ఎత్తు...నేను పాదయాత్ర చేసిన 110 రోజులు ఒక ఎత్తు. 110 రోజుల యువగళం పాదయాత్ర లో ప్రజల కష్టాలు కళ్లారా చూసాను అని లోకేష్ తెలిపారు. సైకో జగన్ విధ్వంస పాలనతో రాష్ట్రం సర్వనాశనం అయ్యింది. చంద్రన్న పాలనలో జరిగిన అభివృద్ధి చూసాను. జగన్ పాలనలో జరిగిన డ్యామేజ్ చూసాను. ఉద్యోగాలు లేక యువత ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోతున్నారు. నకిలీ విత్తనాలతో రైతన్న నష్టపోతున్నాడు. తాగునీటి కోసం మహిళలు బిందెలు మోసుకుంటూ ఇబ్బందులు పడుతున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మనం తెచ్చిన ఎలెక్ట్రానిక్స్. ఐటీ కంపెనీలు కనిపించాయి. పాపాల పెద్దిరెడ్డి పది వేలకోట్ల అవినీతి సామ్రాజ్యం కనిపించింది.ఉమ్మడి అనంతపురం జిల్లాలో చంద్రన్న తెచ్చిన కియా, డ్రిప్ ఇరిగేషన్ కనపడింది. జగన్ తెచ్చిన కష్టాలు కనపడ్డాయి అని వివరించారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో చంద్రన్న తెచ్చిన విమానాశ్రయం. మెగా సీడ్ పార్క్, జైన్ ఇరిగేషన్ ప్రాజెక్ట్, మెగా సోలార్ పార్క్ సిమెంట్ ఫ్యాక్టరీలు. సాగునీటి ప్రాజెక్టులు కనిపించాయి. జగన్ మిగిల్చిన కన్నీరు కనిపించింది అని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఒక బీసీ మహిళ మునీరాజమ్మ జగన్ పాలనలో పడుతున్న బాధని నాతో చెప్పుకుంది. మీడియాతో మాట్లాడింది.పిల్ల సైకో బియ్యపు మధుసూదన్ రెడ్డి మునిరాజమ్మ టిఫిన్ బండిని ధ్వంసం చేసాడు. కాళ్లు పట్టుకొని క్షమాపణ కోరితే వదిలేస్తాం అన్నారు అయినా ఆమె తగ్గలేదు. సైకో పాలన పై



పోరాడింది ఆమెకు టిడిపి అండగా నిలబడింది. ఆమె ధైర్యాన్ని నేను స్ఫూర్తిగా తీసుకున్నాను అని చెప్పారు. పలమనేరుకి చెందిన మిస్బా తల్లితండ్రులు నన్ను కలిసారు. వైసిపి నాయకుడు కూతురు స్కూల్ ఫస్ట్ రావాలి అని మిస్బాకి టీసీ ఇచ్చి వేధించి ఆత్మహత్య చేసుకునేలా చేసారు. డాక్టర్ అవుతానని డైరీలో రాసుకున్న మిస్బా ని చంపేసిన పాపం ఈ సైకోలను ఊరికే వదలదు. ఇలాంటి బాధ ఏ కుటుంబానికి రాకూడదని కోరుకున్నాను అని చెప్పారు. ఎమ్మిగనూరులో రైతులతో సమావేశమైనప్పుడు రంగమ్మ అనే మహిళా రైతు తన భర్త 12 ఎకరాలు కౌలుకి తీసుకోని అప్పులపాలై ఆత్మహత్య చేసుకున్నాడు అని కన్నీరు పెట్టుకుంది. ఆ మహిళా రైతు కష్టాన్ని చూసి తట్టుకోలేకపోయాను. వెంటనే ఆమెకు పార్టీ తరపున సాయం అందించాను. మంత్రాలయం నియోజకవర్గం వలస కూలీలను కలిసాను. వ్యవసాయ పనులు లేక పిల్లలతో సహా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి వస్తున్న వారితో మాట్లాడాను. వ్యాన్ లో వాళ్ళను చూసిన తరువాత నాకు బాధ కలిగిందన్నారు. ఆలూరు నియోజకవర్గంలో నీళ్ల కోసం మహిళలు కిలోమీటర్లు నడవడం చూసాను. ప్యాలస్ లో పడుకునే సైకో కి మహిళలు పడుతున్న కష్టం కనపడటం లేదు. జి.డి నెల్లూరు నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తున్నప్పుడు చిన్న టిఫిన్ సెంటర్ పెట్టుకొని జీవిస్తున్న మోహన అనే మహిళను కలిసాను. ఆమె భర్త చనిపోయాడు. కష్టపడి ఇద్దరు పిల్లల్ని చదివించారు. పెద్దబ్బాయి ఎంసిఎ, చిన్నబ్బాయి డిప్లొమా చేసారు. ఆమె ప్రభుత్వం నుండి మాకు ఎటువంటి సాయం వద్దు. పిల్లలకు ఉద్యోగాలు వచ్చేలా చూడండి చాలు అని అన్నారు. ఆ మాటలు విన్న తరువాత ఎంత బాధ్యతగా పనిచెయ్యాల్లో అర్ధమైంది అని చెప్పారు. పెనుకొండ నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తున్నప్పుడు పద్మావతి అనే యువతి వచ్చి నన్ను కలిసింది. ఆమె కియా అనుబంధ సంస్థలో పనిచేస్తుంది. అంతకు ముందు హౌస్ వైఫ్ గా ఉన్న ఆమె ఇప్పుడు కియా అనుబంధ సంస్థలో పనిచేస్తూ నెలకు రూ.30 వేల జీతం సంపాదిస్తుంది. ఆమె కళ్ళలో ఆనందం చూసిన తరువాత నాకు చాలా సంతోషం వచ్చిందన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో పాదయాత్ర చేసినప్పుడు టిడిపి నాయకుడు తగరకుంట ప్రభాకర్ గారి పిల్లలు నన్ను కలిసారు. 2004 లో వైఎస్ గారు సీఎం అయిన తరువాత తగరకుంట ప్రభాకర్ గారిని దారుణంగా హత్య చేసారు. వారి పిల్లల్ని ఎన్టీఆర్ మోడల్ స్కూల్ లో చదువుకున్నారు. అందరికి ఉద్యోగాలు వచ్చాయి.ప్రభాకర్ గారి చిన్న అమ్మాయి శ్రావణి వచ్చి అన్ని విషయాలు చెప్పి తనకి కూడా బెంగుళూరు లో సాఫ్ట్ వేర్ ఉద్యోగం వచ్చింది అన్నా అన్నప్పుడు చంద్రన్న లో మానవత్వం గుర్తొచ్చింది. పాదయాత్ర చేస్తున్నప్పుడు ప్రజల మనిషి గా ఎలా ఉండాలో అర్థమైంది అని చెప్పారు. యువత, మహిళలు, రైతులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఎదుర్కుంటున్న సమస్యలు పాదయాత్రలో తెలుసుకున్నాను. అధినేత, పార్టీ పెద్దల దృష్టికి సమస్యలు తీసుకొచ్చాను. దానిలో భాగంగానే వారికి మేలు చేసే విధంగా కొన్ని హామీలు ఈ రోజు చంద్రన్న ఇస్తున్నారు అని తెలిపారు.





# 'చంద్రన్న' సంధించిన సంక్షేమాస్త్రం



(మొదటి పేజీ తరువాయి)

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే చేపట్టనున్న ఆరు పథకాలపై సంచలన ప్రకటన చేశారు. సామాన్య, పేద, మధ్యతరగతి ప్రజల జీవనగమనంలో పెను మార్పులకు నాంది పలికే విధంగా చంద్రబాబు తొలి దశలో ఆరు పథకాలను ప్రకటించారు. మహానాడు వేదికగా చంద్రబాబు సంధించిన ' సంక్షేమాస్త్రం ' అప్పుడే రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. భవిష్యత్ కు భరోసా పేరుతో చంద్రబాబు ఆరు పథకాలను వెల్లడించారు. ఈ పథకాల ప్రకటన చేయడం కోసమే నేను మీ ముందుకు వచ్చాను. సంపద సృష్టించడం తెలిసిన పార్టీ తెలుగు దేశం పార్టీ. దాన్ని పంచడం తెలిసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని చంద్రబాబు చెప్పారు. నా ఆడబిడ్డల కోసం మహా శక్తి అనే కార్యక్రమాన్ని చేపడతాం. ప్రతి మహిళను మహా శక్తిగా తయారు చేస్తాం అని వెల్లడించారు. మహాశక్తి పథకం కింద, ఆడబిడ్డ నిధి కింద నెలకు మహిళలకు నెలకు రూ.1500 మీ అకౌంట్ లో వేస్తాం. ఇంట్లో ఇద్దరు మహిళలు ఉంటే ఇద్దరికీ ఇస్తాం. 18 నుంచి 59 వయసు ఉండే ఆడబిడ్డలకు ఆడబిడ్డల నిధి కింద రూ.1500 ఇస్తాను. మీ అన్నగా నేను ఈ సాయం చేస్తాను. నెలకు రూ.1500, ఏడాదికి రూ. 18 వేలు, 5 ఏళ్లలో రూ. 90 వేలు మా ఆడబిడ్డ అకౌంట్ కు పంపిస్తా అని చంద్రబాబు హామీ ఇచ్చారు. మహిళలకు అండగా ఉండే పార్టీ తెలుగు దేశం పార్టీ. డ్వాక్రా సంఘాలు పెట్టిన పార్టీ, మహిళలకు రిజర్వేషన్లు ఇచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని చెప్పారు. అలాగే జగన్ అమ్మఒడి ఒకబూటకంగా మార్చాడు. అందరి బిడ్డలకు అని మోసం చేశాడు. అందుకే తల్లులకోసం తల్లికి వందనం అనే కార్యక్రమంపెడుతున్నాం అని చెప్పారు. తల్లికి వందనం కింద ఏడాది ప్రతి బిడ్డకు రూ. 15000 ఇస్తాం. ఎంత మంది బిడ్డలు ఉంటే అంత మందికి ఏడాదికి రూ. 15000 ఇస్తా. ఎంత మంది పిల్లలు ఉన్నా వారిని చదివించేందుకు రూ. 15 వేలు ఇస్తాం అని చంద్రబాబు వివరించారు. స్థానిక సంస్థల్లో ఎంత మంది పిల్లలు ఉన్నా పోటీ చేసే విధంగా చట్టంలో మార్పు చేస్తాం అని చెప్పారు. నాడు దీపం పథకం ఇచ్చాను. సమైఖ్య ఆంధ్ర ప్రదేశ్ లో నా తల్లి కష్టం చూసి నాడు దీపం పథకం ఇచ్చాను. ఇప్పుడు వంట సిలిండర్ భారంగామారింది. సిలిండర్ రూ. 1200 అయ్యింది. దీంతో మళ్లీ కట్టెల పొయ్యికి వెళ్లే పరిస్థితి వచ్చింది. అందుకే ఏడాదికి ఇంటికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. మూడు సిలిండర్లు ఏడాదికి ఉచితంగా ఇచ్చిదీపం వెలిగిస్తా అని చంద్రబాబు వెల్లడించారు. మహిళలు ఎక్కడికి ప్రయాణం చేయాలి అన్నా వారికి జిల్లా పరిధిలో ఉచిత ప్రయాణం ఏర్పాటు చేస్తాం అని చెప్పారు. ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా ఆడబిడ్డలకు ఇచ్చే కానుక ఇది. మహా శక్తి కింద ఈ నాలుగు కార్యక్రమాలు చేపట్టనున్నట్టు వివరించారు. ఇక రెండోది యువగళం. ఈ పథకం కింద ఏపిలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం అని చంద్రబాబు ప్రకటించారు. 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చేబాధ్యత టీడీపీ తీసుకుంటుందన్నారు. యువతకు ఉద్యోగం వచ్చే వరకు నెలకు రూ. 3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తాం అని చంద్రబాబు హామీ ఇచ్చారు. యువతను వైసీపీ నిర్వీర్యం చేసింది. ఆదుకునే పార్టీ తెలుగు దేశం అని చెప్పారు. మీకు కులాలు కావాలా? మీ భవిష్యత్ కావాలా? యువత ఆలోచించుకోవాలి. ఎవరైనా కులం, మతం పేరు చెపితే యువత చెప్పుతీసుకుని కొట్టండి అని పిలుపునిచ్చారు.న దేశానికి తిండి పెట్టిన వారు అన్నదాత. కరోనా సమయంలో కూడా పని చేసిన ఏకైక వ్యక్తి అన్నదాత. ఈ రోజు ఆ అన్నదాత కష్టాల్లో ఉన్నాడు అని చెప్పారు. అలాంటి అన్నదాతను ఆదుకోవడానికి అన్నదాత పేరుతో పథకం. ఏడాదికి అన్నదాత పథకం కింద ఒక్కో రైతుకు రూ.20000 ఇస్తామని ప్రకటించారు. వ్యవసాయం లాభసాటిగా చేసేందుకు అవసరం అయిన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఇంటింటికి మంచినీరు, బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం, పేదలను ధనికుల్ని చేయటం కోసం పూర్ టూ రిచ్ అనే కార్యక్రమం చేపట్టనున్నట్టు చంద్రబాబు వివరించారు.

**ఎన్టీఆర్ ముందు .. ఎన్టీఆర్ తర్వాత**

మహానాడుకు భారీగా తరలి వచ్చారు. ఎవరైనా అడ్డువస్తే తొక్కుకుంటూ వచ్చారు. క్రీస్తుపూర్వం క్రీస్తు శకం అని ఎలా అంటున్నామో, తెలుగు వారికి ఎన్టీఆర్ శకం ఉంది. ఎన్టీఆర్ ముందు, ఎన్టీఆర్ తరువాత తెలుగు జాతిని చూడాల్సి ఉంది అని చంద్రబాబు పేర్కొన్నారు. కఠోర శ్రమతో, దీక్షతో ఎన్టీఆర్ జీవితంలో ఎదిగారు. తనకు 60 ఏళ్లు వచ్చిన తరువాత ప్రజలకు సేవ చేయడానికి ఎన్టీఆర్ రాజకీయాల్లో వచ్చారు. ప్రజలకు సేవ చేయడం కోసం ఆ వయసులో ఆయన రాజకీయ పార్టీ పెట్టారు. నేడు గల్లీ నుంచి న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్ లో కూడా ఎన్టీఆర్ చిత్రం ప్రదర్శించారు. తెలుగు జాతి ఉన్నంత వరకు తెలుగు వారి గుండెల్లో ఉండే వ్యక్తి ఎన్టీఆర్ అని చంద్రబాబు ప్రశంసించారు. ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా శతకోటి నివాళులు. ఎన్టీఆర్ పేరు చెపితే సంక్షేమం గుర్తువస్తుంది. పేదల కోసం పార్టీ పెట్టి పాలన చేసిన వ్యక్తి నందమూరి తారక రామారావు. ఎన్టీఆర్ పెట్టిన రూ.2 కిలో బియ్యం తరువాత కాలంలో ఆహార భద్రత అయ్యింది. వెనుకబడిన వర్గాల కోసం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఇచ్చారు. పక్కా ఇళ్లు నిర్మించారు. ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారు అని వివరించారు. ఏడాది కాలంలో కొందరు కార్యకర్తలు, నేతలు మనకు దూరం అయ్యారు. నందమూరి తారకరత్న, బొజ్జల గోపాలకృష్ణారెడ్డి, పుష్పరాజ్ వంటి నాయకులు దూరం అయ్యారు అని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని రాజకీయ రౌడీలకు హెచ్చరిస్తున్నా, తెలుగు దేశం కార్యకర్తలను వేధించిన వారిని వదిలేది లేదు. అయినా కార్యకర్తలు పార్టీ జెండా వదల లేదు అని అభినందించారు. మాచర్లలో చంద్రయ్యను చంపేశారు. జై జగన్ అంటే వదిలేస్తాను అని చెప్పినా...జై తెలుగు దేశం అని ప్రాణాలు అర్పించిన కార్యకర్త చంద్రయ్య. ఇలాంటి కార్యకర్తలే తెలుగు దేశం బలం అన్నారు. ఎంతో మంది తెలుగుదేశం పార్టీని దెబ్బతీద్దాం అని ప్రయత్నం చేశారు. కానీ వారంతా



చైతన్యరథం

# 'చంద్రన్న' సంధించిన సంక్షేమాస్త్రం

(III వ పేజీ తరువాయి)

కాలగర్భంలో కలిసిపోయారు అని చెప్పారు. సంపద సృష్టించడం తెలిసిన పార్టీ తెలుగు దేశం పార్టీ. ఆర్థిక సంస్కరణలు అమలు చేసిన పార్టీ తెలుగు దేశం పార్టీ నాడు 16 వేల కోట్ల రూపాయల లోటు బడ్జెట్ అయినా పథకాలు అమలు చేశాం. 2014లో రూ.200 ఉన్న పెన్షన్ ను రూ.2000 చేశాం. పెన్షన్ 10 రెట్లు పెంచాం. ఒకే సారి రూ.50 వేలు రుణమాఫీ చేసిన పార్టీ తెలుగుదేశం. అని చంద్రబాబు వివరించారు.

ఉద్యోగులకు 42 శాతం ఫిట్ మెంట్ ఇచ్చాం. ఇప్పుడు ఈ ప్రభుత్వం పిఆర్సి కాదు కదా. కనీసం జీతాలు కూడా ఇవ్వడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు.

చంద్రన్నబీమా అమలు చేశాం. చనిపోతే రూ. 5 లక్షలు ఇంటికి పంపాం. అన్న క్యాంటీన్, విదేశీ విద్య వంటి పథకాలు పెట్టింది తెలుగు దేశం పార్టీ అని తెలిపారు. తెలుగు వారికి ఒక మంచి రాజధాని ఉండాలి అని అమరావతి సంకల్పించాను. పోలవరం ద్వారా నదుల అనుసంధానం జరిగితే ఎలాంటి ఇబ్బందులులేకుండా ప్రతి ఎకరాకు నీళ్లు ఇవ్వొచ్చు. పోలవరం లో 72 శాతం పనులు పూర్తి చేశాం అని చెప్పారు. యువతకు ఉద్యోగాల కోసం రూ.16 లక్షల కోట్ల ఒప్పందాలు చేసుకున్నాం. 5.50 లక్షల ఉద్యోగాలు కల్పించాం.ఇప్పుడు జాబు రావాలి అంటే బాబు రావాలి అని యువత అంటున్నారన్నారు. సైకో పాలన, అసమర్థ పాలన, రివర్స్ పాలన లో రాష్ట్రం వెనక్కిపోతుంది. బిసి నాయకత్వంపై పెద్ద ఎత్తున దాడులు చేశారు. హింసా రాజకీయాలు చేశారు.ఇదే ప్రాంతంలో ఒక ఎమ్మెల్సీ తన డ్రైవర్ ను చంపి డెడ్ బాడీనిడోర్ డెలివరీ చేశారు అని ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న మొన్న సిఎం మాట్లాడుతున్నాడు. పేదలకు పెత్తం దారులకు పోరాటం అంటున్నాడు అని విమర్శించారు. మనం మహానాడు పెట్టుకుంటే సిగ్గులేని పేటీఎం బ్యాచ్ అడ్డుగా జెండాలు కట్టారు. ఫ్లెక్సీలు వేశారు. మన కార్యక్రమాన్ని డిస్టర్బ్ చేయాలి అని చూశారు. మర్యాదగా ఉండే మంచిగా రాజకీయం చేస్తాం. అడ్డు వస్తే తొక్కుకుంటూ పోతాం అని చంద్రబాబు హెచ్చరించారు. వైసీపీ నేతలు చిల్లర, చెత్త, పనికిమాలిన రాజకీయాలు చేస్తున్నారు. వైసీపీ పాలన వల్ల రాష్ట్రం మొత్తం నష్టపోయింది. బాదుడే బాదుడుకు అన్ని ధరలు పెరిగాయి. గ్యాస్ ధర, చెత్త పన్నులు వేశారు. మద్యం తాగేవారిని కూడా బాదేస్తున్నారు. మద్యం ధరలు రెండు మూడు రెట్లు పెంచారు. నాసిరకం బ్రాండ్లు తెచ్చారు. మీ జీవితంతో, ఆరోగ్యంతో ఆడుకునే పరిస్థితికి వచ్చాడు అని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ 4 ఏళ్లలో రూ. 5లక్షల కోట్లు పన్నుల భారం మోపాడు. రూ.10 లక్షల కోట్లు అప్పులు చేశారు. నాడు ఉచితంగా దొరికిన ఇసుక ఇప్పుడు ఎందుకు దొరకడం లేదు. పశ్చిమ గోదావరి జిల్లాలో ఇసుక ద్వార నెలకు 20 కోట్లు కట్టించుకున్నారు. ఒక నెల ఆ వ్యాపారి కట్టలేకపోతే ఆయనపై ఒత్తిడి తెచ్చారు. దీంతో ఆయన ఆత్మహత్య చేసుకున్నాడన్నారు.

### క్యాస్ట్ వార్ కాదు .. క్యాష్ వార్

ఈ రోజు రాష్ట్రంలో పేదలకు పెత్తందారులకు యుద్ధం కాదు. జరిగేది క్యాస్ట్ వార్ కాదు. జరిగేది క్యాష్ వార్ అని చంద్రబాబు వెల్లడించారు.పేదల డబ్బులు దోచే వారితో యుద్ధం. పేదల సొమ్ము దోచిన వారిని ఆ డబ్బు తిరిగి




పేదలకు దక్కేలా చేస్తాం అని హామీ ఇచ్చారు. జగన్ ఆస్తి రూ. 510 కోట్లు. కానీ అందరి సిఎంల ఆదాయం రూ.508 కోట్లు. జగన్ వ్యవసాయం చేసి సంపాదించాడా? వ్యాపారం చేశాడా? రాజకీయ అవినీతి కాదా? ఆ డబ్బు అంతా ప్రజలదే అని చంద్రబాబు చెప్పారు.ఇసుక దొంగలు, మద్యం దొంగలు, మట్టి దొంగలు, సెటిల్మెంట్లు చేసిన దొంగల నుంచి వాళ్లు మింగింది కక్కించి ప్రజలకు పంచుతా అని హామీ ఇచ్చారు. విధ్వంస పాలన వల్ల రాష్ట్రంలో ఆదాయం మొత్తం పడిపోయింది. 2019లో ఎపి ఆదాయం రూ.66876, తెలంగాణ రూ.69620 కోట్లు అని వివరించారు. రాష్ట్రంలో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గంజాయిపెరిగింది. దాడులు పెరిగాయి. భద్రత లేకుండా పోయింది.జగన్ ఆదాయం పెరిగింది. కానీ ప్రజల ఆదాయం పెరగలేదని చెప్పారు. జగన్ పాలనలో యువత భవిష్యత్ దెబ్బతింది. వారికి దారి చూపే బాధ్యత టీడీపీ తీసుకోవాల్సి ఉందన్నారు. మరోవైపు రాష్ట్రంలో రైతుల పూర్తిగా దగా అయ్యారు. అకాల వర్షాలు వస్తే కనీసం సిఎం పలకరించలేదని చెప్పారు.



### జగన్ పని అయిపోయింది

ఈ మహానాడు ద్వారా చెపుతున్నా. జగన్ పని అయిపోయింది. మళ్లీ జీవితంలో అతను రాలేడు అని చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రానికి తెలుగు దేశం పార్టీ అవసరం ఉంది. ఎన్టీఆర్ పెట్టిన తెలుగు దేశం పార్టీనే మళ్లీ రాష్ట్రాన్ని కాపాడుతుంది. బాలకృష్ణ డైలాగ్ ఉంది. సమయం లేదు మిత్రమా. మనం కూడా ఎన్నికలు సిద్ధం కావాలి అని పిలుపునిచ్చారు. జగన్ ఆలోచన అధికారం గురించి. మన ఆలోచన పేదల జీవితాల గురించి. జగన్ ఆలోచన హత్యలు చేయడం గురించి. హత్యలు చేసినవారిని కాపాడడం గురించి. వివేకా హత్య కు జగన్ సమాధానం చెప్పాలి. హత్యలు చేసే సిఎం రాష్ట్రానికి అవసరమా అని చంద్రబాబు ప్రశ్నించారు. వీళ్ల ఆలోచనలు గంజాయి, ఇసుక దోపిడీ, సహజ వనరుల దోపిడీ. మన ఆలోచన ఉద్యోగాలు, పెట్టుబడులు . వాళ్లు రోజుకు ఎంత దోచుకోవాలి అని ఆలోచిస్తారు. మనం పేదల జీవితాల్లో మార్పు ఎలా తేవాలి రోజూ ఆలోచిస్తాం అని చెప్పారు. వాళ్లకు రోజూ రాజకీయమే. మనకు రోజూ ప్రజల జీవితాల గురించే. నాడు నేను కొంత సమయం రాజకీయాల పై పెట్టి ఉంటే, జగన్ వచ్చేవాడు కాదన్నారు. జగన్ రౌడీలను సభలకు పంపుతాడు. మనం మంచి వారిని, విద్యావంతులను పంపుతాం అని వెల్లడించారు. జగన్ ది ధనబలం. మనది జన బలం.. మనది విజన్ పాలిటిక్స్ వారిది. ప్రిజన్ పాలిటిక్స్ అని విమర్శించారు. రేపు జరిగేది కురుక్షేత్ర యుద్ధం. పోరాటానికి మీరు సిద్ధమా అడుగుతున్నా. ఎన్నికల యుద్ధానికి వెళ్లే టప్పుడు మీకు ఆయుధాలు ఇవ్వాలి. అదే భవిష్యత్ కు గ్యారెంటీ అని చంద్రబాబు వెల్లడించారు.



చైతన్యరథం

https://www.telugudesam.org/

## మండుటెండ.. జోరువాన

# అయినా తగ్గేదేలే...

పోటెత్తిన జన ప్రవాహంతో గోదావరి ప్రాంతం జన గోదావరిగా మారింది.. వేమగిరి అశేష జనవాహినితో జనగిరిగా మార్మోగింది. గోదావరి గడ్డ నుంచి లక్షల మంది టీడీపీ సైన్యం ఎదుట తెలుగుదేశం ఎన్నికల సమర శంఖారావాన్ని పూరించింది. పోటెత్తిన అభిమాన సందోహంతో తెలుగుదేశం మహానాడు సభ గ్రాండ్ సక్సెస్ అయింది. రాజమహేంద్రవరంలో తెదేపా 'మహానాడు' రెండో రోజు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఆదివారం సాయంత్రం ఈదురుగాలులతో భారీగా వర్షం కురిసినప్పటికీ.. వర్షంలో తడుస్తూనే నేతలు ప్రసంగాలు కొనసాగించారు. అటు కార్యకర్తలు సైతం వెనక్కి తగ్గకుండా ప్రసంగాలు విన్నారు.





జోరువానలోనూ అలాగే కూర్చొని నేతల ప్రసంగాలు వింటూ.. కార్యకర్తలకు స్ఫూర్తిగా నిలిచిన టీడీపీ యువనేత నారా లోకేష్, తదితర నేతలు













మహానాడు ప్రాంగణం వద్ద మబ్బులు కమ్మిన వేళ...



# ఎన్టీఆర్‌కు ఘన నివాళులు...

రాజామహేంద్రవరంలో కోటిపల్లి బస్టాండ్ సెంటర్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన టిడిపి అధినేత చంద్రబాబు, అచ్చెన్నాయుడు, బాలకృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు.











హైదరాబాద్ ఎన్టీఆర్ ఘాట్‌లో నందమూరి తారక రామారావు శత జయంతి సందర్భంగా నివాళలర్పిస్తున్న హిందూపురం శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ పోలీ బ్యూరో సభ్యులు నందమూరి బాలకృష్ణ.



ఎన్టీఆర్ ఘాట్‌లో స్వర్గీయ నందమూరి తారక రామారావు శత జయంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న నారా భువనేశ్వరి నందమూరి కుటుంబ సభ్యులు








రాజమహేంద్రవరంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, పార్టీ నేతలు

చైతన్యరథం

# 'ఎన్ఆర్ఐ యుఎస్ఏ' అధ్వర్యంలో ఎన్టీఆర్‌కు నివాళి






శక పురుషునికి 'టైమ్ స్క్వేర్' శత జయంతి నీరాజనం!
'టైమ్ స్క్వేర్' చరిత్ర లోనే అద్భుతం!!
'అన్న ఎన్టీఆర్' ఎఫెక్ట్ - ఊపిరి బిగబట్టిన 'టైమ్ స్క్వేర్'- రికార్డు సృష్టించిన 'అన్న ఎన్టీఆర్' ప్రకటన-ఏ నోట విన్నా 'అన్న ఎన్టీఆర్' మాటే!!

ఆసేతు హిమాచలం స్థాయికి ఎదిగిన తెలుగింటి 'అన్న ఎన్టీఆర్' కీర్తి, అమెరికాలో అత్యంత ఖరీదైన ప్రాంతం న్యూయార్క్‌లోని 'టైమ్ స్క్వేర్'లోనూ తళుక్కున మెరిసింది. ప్రపంచ పర్యాటకులని, కన్ను తిప్పకుండా చేసింది.


200 అడుగుల ఎత్తు, 36 అడుగులు వెడల్పుతో ఈ ప్రకటన ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతంలో ఏకంగా 24 గంటల పాటు 'అన్నగారి' ప్రకటనను ఏర్పాటు చేయడం సంచలనంగా మారిందన్నారు. మే 27 అర్ధరాత్రి నుంచి మరుసటి రోజు అంటే 'ఎన్టీఆర్' పుట్టిన రోజు మే 28వ తేదీ అర్ధరాత్రి వరకు ఈ ప్రకటన డిస్ ప్లే అవుతుందన్నారు. 'అన్నగారి' విభిన్న క్యారెక్టర్లను ఈ డిస్ప్లేపై ప్రదర్శించడం, పలు సినిమాల్లో 'అన్నగారు' చూపిన విశ్వరూపాలా తాలూకా చిత్రాలు ఈ సమాహారంలో కొలువుదీరాయని అన్నారు. ప్రతి 4 నిముషాలకు ఒకసారి 15 సెకన్ల చొప్పున ఈ ప్రకటన ప్రసారం అవుతుందని, తెలుగువారి ఆత్మగౌరవాన్ని చిరస్థాయిగా చరిత్రలో నిలిపిన 'ఎన్టీఆర్'కు దక్కడం మరో గౌరవం అన్నారు. కనుల విందుగా మారిన 'అన్నగారి' విశ్వరూపాలను ఎన్నారైలు, స్థానికులు, చిన్నారులు, న్యూయార్క్‌కు ప్రపంచ వ్యాప్తంగా వచ్చే పర్యాటకులు, ఇలా అనేక మంది ఊపిరి బిగబట్టి మరీ 'టైమ్ స్క్వేర్'లో ఉల్లాసంగా వీక్షించి, ఆయన ఎవరు? ఎక్కడివారు? ఎందుకు ఇక్కడ ఏర్పాటు చేశారు? విశేషం ఏంటి? ఆయన సినిమాలు, రాజకీయం, వ్యక్తిత్వం ఇలా అనేక కోణాల్లో 'అన్నగారి' చరిత్రను తెలుసుకునే ప్రయత్నం చేయడం గమనార్హం. 'అన్న ఎన్టీఆర్' శత జయంతిని పురస్కరించుకుని 'జయరాం కోమటి' పర్యవేక్షణలో ఎన్నారై టీడీపీ క్రింద 28 నగరాల్లో ఉన్న కార్యనిర్వాహక కమిటీ సభ్యులంతా కలిసి శతవత్సర వేళ, తొలి ప్రయత్నంగా ఏర్పాటు చేసిన 'అన్న ఎన్టీఆర్' ప్రకటనకి, అన్నగారి ఆశీస్సులు తోడై, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 'అన్నగారి' అభిమానులని కేరింతలు కొట్టించింది.









చైతన్యరథం

## చంద్రబాబు పాలన చారిత్రక అవసరం

### వచ్చేది క్లాస్ వార్ కాదు.. క్యాష్ వార్ - జగన్ మాయమాటలు నమ్మొద్దు: అచ్చెన్నాయుడు



రాష్ట్రంలో అన్ని వనరులు దోచుకోవడమే కాకుండా అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేసిన జగన్ ఇప్పుడు అమాయకంగా చెబుతున్న మాయ మాటలను నమ్మొద్దని తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షుడూ కె అచ్చెన్నాయుడు అన్నారు.

రాజమహేంద్రవరం వేమగిరిలోని మహానాడు సభలో ఆయన ప్రసంగిస్తూ, జగన్ చెబుతున్నట్లు ఇది క్లాస్ వార్ కాదని, క్యాష్ వార్ అని వ్యాఖ్యానించారు. ఈ దేశంలో అందరి ముఖ్యమంత్రులకన్నా అత్యంత ధనవంతుడైన జగన్ పేదవాడు ఎలా అవుతాడని ఆయన ప్రశ్నించారు. పేదవాడైతే ఎనిమిది ప్యాలెస్ లు ఎలా వచ్చాయని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుతం అన్ని వర్గాలు దెబ్బతిని, అన్ని వ్యవస్థలు సర్వనాశనం అయిపోయిన నేపథ్యంలో చంద్రబాబు అవసరం ఎంతో ఉందన్నారు. జగన్ దుర్మార్గ పాలనను సాగనంపడానికి ఇది చారిత్రక అవసరమన్నారు. సైకో పాలనలో ఐదు కోట్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పేద వాళ్ళను జగన్, వైసిపి వాళ్ళు ఏవిధంగా దోచుకున్నారో వాటిని చంద్రన్న వచ్చాక వెలికి తీసి, వాళ్లపై ఉక్కుపాదం మోపి, ఆ సొమ్మును మళ్ళీ పేదలకు పంచుతారని అచ్చెన్నాయుడు అన్నారు. ఈరోజు వర్షం కురిసినప్పటికీ సభ ఆగలేదని, ఎందుకంటే అప్పుడు ఎన్టీఆర్, ఇప్పుడు చంద్రబాబు ఏ కార్యక్రమం తలపెట్టినా ఆగకుండా ముందుకు సాగుతుందని ఆయన వ్యాఖ్యానించారు.

## తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం ఖాయం

### - మహానాడు సభలో బాలకృష్ణ



రాజమహేంద్రవరంలో అన్ని వర్గాల ప్రజలను అవస్థలపాలు చేసి, అన్ని వ్యవస్థలను నాశనం చేసిన ప్రస్తుత పాలన పోయి, తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయమని నందమూరి నటసింహం, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం వేమగిరిలోని మహానాడు సభలో ఆయన ప్రసంగించారు.

ఆనాడు ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టి అధికారంలోకి వచ్చాక ఎన్నో సంస్కరణలు తెచ్చారని, పేదవాడి ఆకలి తీర్చారని, అందరిలో రాజకీయ చైతన్యం తెచ్చారని, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ఇచ్చారని ఆయన వివరించారు. అందుకే ఆయన మహానుభావుడు అయ్యాడని, మహానుభావుడు అవ్వాలంటే మహోన్నత వ్యక్తిత్వం, ఆదర్శం వంటి మంచి లక్షణాలు ఉండాలన్నారు. కానీ ఇప్పుడు వేరే రకం మహానుభావులను చూస్తున్నామని పరోక్షంగా జగన్ నుద్దేశించి వ్యాఖ్యానించారు. అన్ని వ్యవస్థలను ప్రస్తుత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, లక్షల కోట్ల భక్షకుడు, రావణ పాలన అన్నట్లుగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు.

టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వకుండా తాత్సారం చేసారని, ఇప్పుడు కూలిపోయే దశ తీసుకొచ్చి, ఇస్తారేమో చూస్కోవాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో పరిశ్రమలు లేవని, నిరుద్యోగం పెరిగిందని, అదే సమయంలో దేశంలోనే నెంబర్ వన్ గా గంజాయి, డ్రగ్స్ లో మన రాష్ట్రాన్ని నిలబెట్టారని ఆయన అన్నారు. రైల్వే జోన్ అన్నారు, ప్రత్యేక హోదా అన్నారు వాటిని ఎందుకు గాలికి వదిలేశారని ఆయన ప్రశ్నించారు. దొరికిందల్లా దోచుకుని పబ్బం గడుపుకుంటున్నారని ఆయన అన్నారు. అందుకే మళ్ళీ తెలుగుదేశం పూర్వవైభవం సంతరించుకుని చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని బాలకృష్ణ చెబుతూ అందుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపు నిచ్చారు.

# నార్త్ కరోలినాలో 'ఎన్టీఆర్ శతజయంతి' ఉత్సవాలు









నార్త్ కరోలినాలో "తెలుగు వారసత్వ వారంగా ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు. ప్రస్తుతం బ్రతికిఉన్న అతి ప్రసిద్ధి చెందిన పురాతన భాషలలో తెలుగు భాష ఒకటి. క్రీపూ 400 ఏళ్లనాటి తెలుగు శాసనలు తెలుగుభాష గొప్పతనం, సాహిత్యం, చరిత్రను గురించి తెలియజేస్తున్నాయి. భారతదేశ దక్షిణ-మధ్య ప్రాంతం నుండి వచ్చిన తెలుగు మాట్లాడే ప్రజలు ఉత్తర కరోలినా రాష్ట్రంతో సహా ప్రపంచవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఉన్నారన్నారు. ఉత్తర కరోలినా తెలుగు కమ్యూనిటీ భారతీయ వారసత్వం, సంస్కృతిని సంరక్షించడంలోను, సుసంపన్నం చేయడంలోను కీలక పాత్ర పోషిస్తోంది. అంతేకాకుండా, ఉత్తర కరోలినా వైవిధ్యం కాపాడటంలో తెలుగు కమ్యునిటీ ఎనలేని సేవ చేస్తోందని, ఉత్తర కరోలినా తెలుగు సంఘం వైద్యం, ఔషధాలు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఇంజినీరింగ్, పరిశోధన, లా, వ్యాపారం, విద్యా లాంటి అనేక రంగాలలో గణనీయమైన కృషి చేస్తోందన్నారు. నార్త్ కరోలినా తెలుగు సంఘం క్యారీలో ఎత్తైన శ్రీ వేంకటేశ్వర ఆలయం నిర్మించడంలో నాయకత్వం వహించి కీలకపాత్ర పోషించిందని, తెలుగు దిగ్గజం, సినీ నటుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ సినిమాలు, రాజకీయాలు, తెలుగువారి సంస్కృతి, సాంప్రదాయాలపై చెరగని ముద్ర వేశారు. పంచవ్యాప్తంగా తెలుగు మాట్లాడే ప్రతీ ఒక్కరికీ ఎన్టీఆర్ ఒక ఐకనిక్‌గా అవతరించారు. మే 28, 2023, ఎన్టీఆర్ జయంతి శతజయంతి రోజున తెలుగు వారికి ఆయన చేసిన బహుముఖ సేవలను గుర్తించి గౌరవించే అవకాశం కలగడం మన అదృష్టమన్నారు. తెలుగువారి సంస్కృతిని, వారసత్వం, సాంప్రదాయలకు ఎనలేని సేవచేసిన ఎన్టీఆర్ స్మారకార్థం నార్త్ కరోలినా తెలుగు సంఘం జూన్ 3, 2023న సమావేశమవుతుందన్నారు. ఎన్టీఆర్ శతజయంతిని పురస్కరించుకుని నార్త్ కరోలినా రాష్ట్ర గవర్నర్, రాయ్ కూపర్, మే 28 నుంచి జూన్ 3, 2023 వరకు నార్త్ కరోలినాలో "తెలుగు వారసత్వ వారం"గా ప్రకటించారు. నార్త్ కరోలినా పౌరులు తెలుగు వారసత్వ వీక్‌ను జరుపుకోవాల్సింది కోరారు.

# మహానాడు ప్రత్యేకం





ఎన్టీఆర్ శతజయంతి, మహానాడు సందర్భంగా టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుని మర్యాదపూర్వకంగా కలిసి తన కుమార్తె వివాహానికి ఆహ్వానించిన తంబళ్లపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఇంఛార్జి, మాజీ శాసనసభ్యులు శంకర్ యాదవ్, గంటా నరహరి తదితరులు.





తెలుగుదేశం వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా పార్లమెంట్ లో ఎన్టీఆర్ విగ్రహానికి పులమాల వేసి ఘన నివాళిలర్పించిన తెలుగుదేశం పార్టీ ఎంపీలు కేశినేని శ్రీనివాస్ (నాని), కనకమేడల రవీంద్ర కుమార్ తదితరులు, అనంతరం సిబ్బందితో కేక్ కట్ చేశారు.



కాకినాడ జిల్లా అన్నవరంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ వెంకటేశ్వర రావు పెనుకొండ నియోజకవర్గ టీడీపీ నాయకులు కార్యకర్తలు కలిసి ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా కేక్ కట్ చేసి ఘన నివాళులర్పించారు.



ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా విజయవాడ 57వ డివిజన్ రాజరాజేశ్వరి పేటలో బీసీ సెల్ నాగ వంశీ సాధికారిక రాష్ట్ర కన్వీనర్ ఎరుబోతు రమణారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ నాయకులు కేశినేని శివనాథ్(చిన్ని) పాల్గొని ఎన్టీఆర్ ఘనంగా నివాళులు అర్పించి కేక్ కట్ చేసి ఘన నివాళి అర్పించారు.




కాకినాడలో ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు స్థానిక పెద్దమార్కెట్ అన్న జనార్ధన్ కేరేజ్ కార్యాలయంలో స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా స్థానిక బస్టాండ్ వద్ద గల ఈగల్ ఫ్యామిలీ రెస్టారెంట్ వద్ద మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపు ఏర్పాటు చేసి, ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ పావని ప్రియాంక, ముమ్మనేని భానుమతి, డాక్టర్ వేమూరి శేషగిరిరావు శాఖమూరి చిన్న వీరవల్లి మురళి జొన్నకూటి నీలాంబరం తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ శతజయంతి, మహానాడు వేడుకల్లో పాల్గొన్న సికింద్రాబాద్ ఇన్చార్జ్ వల్లారం శ్రీనివాస్, సంధ్యపోగు రాజశేఖర్, మన్నె సంజీవరావు, చాడా మరియా సురేఖ, రమణ, బి. విఠల్, కాసుల సత్యం, లక్ష్మి గణేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



రాజమండ్రి అన్న ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా అమలాపురం పార్లమెంట్ ఐ టి డి పి ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ చౌదరి ఆధ్వర్యంలో జొన్నడ గ్రామం లో పూలమాలవేసి నివాళు లర్పించారు.



రాజమహేంద్రవరం వేమూరు నియోజకవర్గం కొల్లూరు మండలం నుండి తెలుగు దేశం పార్టీ రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి, కొల్లూరు మండల మాజీ ఎం.పి.పి కనగాల మధుసూధన్ ప్రసాద్ ఆధ్వర్యంలో మహానాడు సభలో పాలొన్నారు.



మహానాడు వేడుకల్లో ఎన్టీఆర్ శత జయంతి దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీని సందర్శించిన వడ్డే వెంకట్ తదితరులు

ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా కేక్ కట్ చేసి ఘన నివాళి అర్పించానా పార్లమెంటు అధ్యక్షులు పి.సాయిబాబా , వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల కిషోర్, ప్రధాన కార్యదర్శి పి.బాలరాజ్ గౌడ్, సిహెచ్ విజయశ్రీ జయాదగిరి రావు, ఆర్.భాస్కర్, ప్రమీల, జాన్సి తదితరులు





రాజమండ్రి మహానాడులో జాతీయ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకి నమస్కరిస్తున్న తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి



ఆత్మకూరు పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ నందు ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించిన టిడిపి నాయకులు, కార్యకర్తలు



యర్రగుంట్లటౌన్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా రోగ బాధితులకు పండ్లు బ్రెడ్ ఆసుపత్రిలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రమేష్ నాయుడు తెలుగుదేశం పార్టీ యర్రగుంట్లటౌన్ అధ్యక్షుడు సన్నపురెడ్డి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు

ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా నెల్లూరు జిల్లా టిడిపి కార్యాలయంలో ఆయన విగ్రహానికి నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, తాళ్ళపాక అనురాధ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి, కేక్ కట్ చేసి ఘన నివాళి అర్పించారు.





సందర్భంగా ప్రొద్దుటూరులో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ సెక్రెటరీ శ్రీనివాస్ యాదవ్, కడప జిల్లా అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరి యాదవ్ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు టిడిపి కార్యలయంలో ఎన్టీఆర్ శతజయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు.



భీమడోలు మండలం, సంతపేట, భీమడోలు పంచాయితీ కార్యలయం, వడ్లపట్ల, పూళ్ళ గ్రామాలలో ఎన్టీఆర్ శతజయంతి వేడుకలలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరలు



జమ్మలమడుగు ఆర్టీసి బస్టాండ్ ఎదురుగా నూతన టిడిపి కార్యాలయంలో జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి, ఎక్స్ ఎమ్మెల్సీ నారాయణ రెడ్డి, ఎమ్మెల్సీ శివనాద్ రెడ్డి, ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి, శత జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.



ఆదిలాబాద్ పార్లమెంట్ లోని కగజ్ నగర్ లోని స్థానిక ఎన్టీఆర్ చౌక్‌లో ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.



మియాపూర్‌లో ఘనంగా నందమూరి తారకరామారావు శతజయంతి వేడుకలు



మహబూబాబాద్ పార్లమెంట్ పరదిలోని నర్సంపేట నియెజకవర్గం, ఖానాపురంలో అడప నర్సింగరావు టిడిపి నర్సంపేట ఇంచార్జ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రానికి పూలవెసి ఘనంగా నివాళులు అర్పించారు.

బెల్లంపల్లి పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా టి.ఎన్.టి.యు.సి ప్రధాన కార్యదర్శి మనీ రామ్ సింగ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేసారు.



రాజమహేంద్రవరంలో మహానాడు బహిరంగ సభ కు హాజరై జయప్రదం చేసిన తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య, పోతుల లక్ష్మీనరసింహులు, పోలన్న, బీసీ సెల్ సోదరులు పాల్గొని జయప్రదం చేశారు.



ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోనే తెలుగు దేశం పార్టీ ఆఫీస్‌లో భూక్య సునీత మంగీలాల్ టిడిపి ఇంచార్జ్ ఎన్టీఆర్ విగ్రానికి పూలమాల వేసి, కెక్ కట్ చెసి ఘనంగా వెడుకలు నిర్వహించారు.

ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా పిడుగురాళ్ల 1వ వార్డు చంద్రపాలెంలో టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించి, కేకు కట్ చేశారు.





గూడూరులో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా చెన్నూరు నందు పల్లంపర్తి మధుసూదన్ రెడ్డి, సీనియర్లను శాలువాతో సత్కరించి, కేక్ కటింగ్ ఘన నివాళి అర్పించారు.



కాకినాడ సిటీ నియోజవర్గం నుండి మహానాడు కు పెద్ద ఎత్తున తరలి వెళ్లిన వనమాడి కొండబాబు పసువు సైన్యాని బస్సులు, కార్ల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.



రాజమండ్రి మహానాడు బహిరంగ సభ కార్యక్రమంకు ఏలూరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున బయలుదేరుతున్న టిడిపి నాయకులు,కార్యకర్తలకు ఏలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బడేటి రాధాకృష్ణయ్య (చంటి) జెండా ఊపి ప్రారంభించారు.



చిరమణ గ్రామము ఎ.స్. పేట మండలం నెల్లూరు జిల్లా లోని ఎన్టీఆర్ అభిమానులు ఎన్టీఆర్‌కి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమము లో కంచర్ల శ్రీహరి నాయుడు, అంకయ్య, కంచర్ల వర ప్రసాద్, సురేష్, తదితరులు పలుగున్నారు.

విశ్వ విఖ్యాత నట సార్వభౌముడికి కడప ఎన్టీఆర్ సర్కిల్‌లో ఆయన విగ్రహానికి పూలతో నివాళి అర్పించారని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ తెలిపారు.



మహబూబునగర్‌లో ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా క్లాక్ టవర్ చౌరస్తాలో టిడిపి నాయకులు కార్యకర్తలు నిర్వహించారు.







హైదరాబాద్ ఎన్టీఆర్ ఘాట్‌లో నందమూరి తారకరామారావు శతజయంతి సందర్భంగా నివాళులర్పించిన తెలంగాణ టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వేజండ్ల కిషోర్ బాబు.

రాజమహేంద్రవరం లో తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమంలో వాలంటీర్లుగా తెలుగుయువత, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడులో ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా పూలమాలవేసి ఘన నివాళి అర్పించిన టిడిపి పినపాక నియోజకవర్గ ఇన్చార్జ్ తాతా మాధవి లత వారి బృందం.



బోనకల్‌లో విశ్వవిఖ్యాత నటసార్వభౌమ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ శతజయంతి టిడిపి పార్లమెంటరీ రైతు అధ్యక్షుడు నందమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

**టిడిపి వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి పులి రాంబాబు గౌడ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకొని టిడిపి కార్యాలయంలో నాయకులు కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.**

**పినపాక నియోజకవర్గం మణుగూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ శత జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వట్టం నారాయణ దొర పూలమాల వేసి మహనీయునికి ఘన నివాళులర్పించారు.**


**కోదాడ పట్టణ టిడిపి అధ్యక్షు కార్యదర్శి ఉప్పుగండ్ల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి, పిడతల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.**

# చిరాకు పుట్టిస్తున్నావు నాని: వెనిగళ్ళ రాము

కృష్ణాజిల్లా గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని పదే పదే చెప్పే వెన్నుపోటు జరిగినప్పుడు ఆయన ఎక్కడున్నారని, ఆ తర్వాత ఏ పార్టీ నుండి పోటీ చేశారు, అప్పుడేం జరిగిందో నన్ను చెప్పమంటారా అంటూ టిడిపి నేత వెనిగండ్ల రాము నిలదీశారు. ఆదివారం గుడివాడలో వెనిగండ్ల మీడియాతో మాట్లాడారు. కొడాలి నాని మళ్లీ నోరు పారేసుకున్నారని, కంపుకొట్టే నోటితో పిచ్చి మాటలు మాట్లాడుతూ చిరాకు కలిగిస్తున్నారన్నారు. కొడాలి నాని మాటలు విన్నవారందరికీ చిరాకు పుట్టి మళ్లీ మొదలెట్టాడురా బాబూ, అనుకునే పరిస్థితికి వచ్చారన్నారు. మాటల్లో ఏమాత్రం కొత్తదనం ఉండదని, ఎప్పుడు చూసినా ఒకటే వాగుడు, ఒకటే కథ చెబుతూ వెన్నుపోటు అంటుంటాడన్నారు. కొడాలి నాని చెప్పే వెన్నుపోటు జరిగినప్పుడు ఆయన ఎక్కడున్నారని ప్రశ్నించారు. ఆ తర్వాత కొడాలి నాని ఏ పార్టీలోకి వచ్చారని, ఏ పార్టీ నుండి పోటీ చేశారో కూడా చెప్పాలన్నారు. ఎన్టీఆర్ చనిపోయిన తర్వాత కొడాలి నాని ఏం చేశాడో అందరికీ తెలుసని అన్నారు. లక్ష్మీపార్వతిని కుర్చీ నుండి లాగి స్టేజి మీద నుండి కిందికి తోసేసిన విషయం ఎవరికీ తెలియనిది కాదన్నారు. పదేపదే పనికిమాలిన సోది చెప్పిందే చెప్పుకుంటూ ఎన్నో ఏళ్లుగా పబ్బం గడుపుకుంటున్నాడని విమర్శించారు. గుడివాడ నియోజకవర్గాన్ని ఎలా అభివృద్ధి చేద్దాం, ప్రజలకు న్యాయం ఎలా చేయాలనే వాటి గురించి ఆలోచించాలని సూచించారు. కొడాలి నానిని నమ్మి ఆయన వెంట తిరిగిన అడపా బాబ్జి సర్వం కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అడపా బాబ్జి బతికి ఉన్నప్పుడు గుడివాడ మున్సిపాలిటీలో ఆయనకు ఏ పనీ చేయవద్దని చెప్పలేదా అని కొడాలి నానిని ప్రశ్నించారు. కొడాలి నానిని బంధువుగా చెప్పుకుంటున్న మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ తన కింది స్థాయి ఉద్యోగులను వేధిస్తూ, ఎస్సీ ఉద్యోగులను కులం పేరుతో దూషిస్తున్నా ప్రశాంతంగా చూస్తూ కూర్చున్నాడన్నారు. గుడివాడ మున్సిపాలిటీలో జరిగిన అవినీతి కార్యక్రమాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయని తెలిపారు. గత 20 ఏళ్లుగా గెలిపిస్తున్నా ఒక్క రోడ్డు కూడా వేయకపోవడం గుడివాడ ప్రజలను వెన్నుపోటు పొడిచినట్టు కాదా అని అన్నారు. నియోజకవర్గంలో కనీస మౌలిక సదుపాయాలు కూడా కనుమరుగయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువతకు ఉద్యోగాలు లేని పరిస్థితిని కల్పించారని, గంజాయి, పేకాట వంటి అసాంఘిక కార్యక్రమాలను ప్రోత్సహించడం వల్ల ప్రజల్లో సహనం నశించి పోతోందని అన్నారు. కొడాలి నాని మాట్లాడే ప్రతి మాట తనకు పనికి వచ్చేలా ఉందని ఎవరూ అనుకోవట్లేదన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. కొడాలి నానిపై పోటీ చేయడానికి చంద్రబాబు, లోకేష్ గుడివాడ రావాలా అని ఎద్దేవా చేశారు. చంద్రబాబు స్థాయి కొడాలి నానికి ఎప్పటికీ రాదని గుర్తు చేశారు. గుడివాడ నుండి పోటీ చేసేందుకు చంద్రబాబును ఒప్పిస్తానని, ఆయనపై జగన్ రెడ్డిని పోటీ చేయించాలని సవాల్ విసిరారు. స్థాయికి మించి మాట్లాడవద్దని కొడాలి నానికి సూచించారు. గుడివాడ నుండి చంద్రబాబు పోటీ చేస్తే తనకు ఆనందమేనని, ఆయన వస్తే గుడివాడ అభివృద్ధి, ప్రజలకు మేలు జరుగుతాయన్నారు. ముందు మంచిగా మాట్లాడడం, ప్రజలకు ఏం చేయాలో నేర్చుకోవాలని కొడాలి నానికి సూచించారు. ఎంతసేపు సోది వాగుడు వాడడం మానేసి మంచి మనిషిలా మారాలని, అప్పుడు జనం నీ మొఖం చూడడానికి ఇష్టపడతారన్నారు. లేకపోతే 2024 తర్వాత నీ మొఖం చూడడానికి కూడా ఎవరూ ఉండరన్నారు. నీతో మాట్లాడటం కూడా దండగని వెనిగండ్ల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

## మహానాడు ప్రత్యేకం



> తెలుగు వారి కీర్తిని ఖండాంతరాలకి వ్యాపింపజేసిన శకపురుషుడు. నటనలో ఎదురులేని కథానాయకుడు. రాజకీయాలలో తిరుగులేని మహా నాయకుడు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు. విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు. స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు గారి శత జయంతి సందర్భంగా ఘననివాళి.!
>
> – అచ్చెన్నాయుడు



వెలిగండ్లలో



కౌతాళంలో

# పేదల ఆశాజ్యోతి ఎన్టీఆర్

ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలలో భాగంగా గొల్లపూడి వన్‌సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పూలమాల సమర్పించి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలుగు ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచి ఉంటారన్నారు. తెలుగు వాడి ఆత్మ గౌరవానికి ప్రతీక అన్న ఎన్టీఆర్. ఎన్టీఆర్ జన్మదినం సందర్భంగా ప్రతి సంవత్సరం రక్తదానం చేస్తున్నా అన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే రక్తదాన శిబిరంలో ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు ప్రతి తెలుగువాడిని ఎన్టీఆర్ జ్ఞాపకాలతో నింపాయన్నారు. మనదేశం సినిమాతో ప్రారంభమైన ఎన్టీఆర్ సినీ ప్రస్థానం అప్రతిహతంగా కొనసాగిందన్నారు. రాముడేసినా.. కృష్ణుడేసినా.. రావణుడి పాత్ర అయినా దుర్యోధనుడి పాత్ర అయినా అన్న ఎన్టీఆర్ కు ఎన్టీఆరే సాటి అన్నారు. నేడు మహానుభావుడు ఎన్టీఆర్ 100వ పుట్టినరోజు జరుపుకుంటున్నాం. ఎన్టీఆర్ పుట్టుకతో ఎన్టీఆర్ శకం ఆరంభమైంది కూడు.. గూడు.. గుడ్డ.. నినాదంతో తెలుగుదేశం పార్టీ పెట్టి తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి తెచ్చిన ఘనత ఎన్టీఆర్‌దే అన్నారు. ఆ మహానుభావుడు పెట్టిన తెలుగుదేశం 42 సంవత్సరాలుగా పేదల కోసం పనిచేస్తుందిని. ప్రతీ పేదవాడిని ఆర్థికంగా నిలబెట్టాలని.. పిల్లలకు ఉన్నత చదువులు చదువుకునే అవకాశం కల్పించాలని.. ఆరోగ్య భద్రత కల్పించాలనే లక్ష్యంతో చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారన్నారు. బసవతారకం క్యాన్సర్




గొల్లపూడిలో

హాస్పటల్ ద్వారా ప్రతి సంవత్సరం రెండున్నర లక్షలకు పైగా పేదలు చికిత్స పొందుతున్నారు చుట్టుపక్కల రాష్ట్రాల నుంచి సైతం బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ కు వస్తున్నారన్నారు. మన రాష్ట్రానికి మంచి రోజులు రావాలంటే చంద్రబాబు నాయుడు అధికారంలో రావాలన్నారు.



పెనమలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పోరంకిలోని ఎన్టీఆర్ గారి విగ్రహానికి బోడే సురేష్ నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సిరిగిరి మధు, కంచర్ల గోపి, కంచర్ల రాధా, కుర్రా నరేంద్ర, ఏళ్ల చక్రవర్తి, చనుమోలు శ్రీనివాస్, కొలివి, కోనేరు మురళి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పేదవారికి చక్ర పొంగలి, పులిహోర పంపిణీ చేశారు.



స్వర్గీయ నందమూరి తారక రామారావు శత జయంతిని పురస్కరించుకొని ఎన్టీఆర్ జిల్లా వెలిటికల్లు సెంటర్ నందు గల ఎన్టీఆర్ విగ్రహానికి కోగంటి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన ఏకైక మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఒక్కడేనని అన్నారు. ఎన్టీఆర్ కిలో రెండు రూపాయల బియ్యం ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ, గుర్రంరామకృష్ణ, టౌన్ పార్టీ అధ్యక్షులు వేమ వెంకటరావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.



స్వర్గీయ నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాలను ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం తాతకుంట్లలో ఘనంగా నిర్వహించారు. పలువురు టిడిపి నేతలు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టిడిపి నాయకులు మాట్లాడుతూ తెలుగు సినీ పరిశ్రమలో ఓ వెలుగు వెలిగిన కథానాయకుడు, రాజకీయాలకు సరికొత్త అర్థం చెప్పిన మహానాయకుడు, పేదలకు ఆశాజ్యోతి, సంక్షేమ పథకాలకు ఆధ్యుడు అన్న ఎన్టీఆర్ అని కొనియాడారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

### కౌతాళంలో

కౌతాళంలో మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు శత జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు చెన్నబసప్ప ధని, వెంకటపతిరాజు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు సంక్షేమ పథకాలను మొదటిసారిగా అందించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కిందన్నారు. సంక్షేమ పథకాలకు ఆద్యుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్ అని ప్రశంసించారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.








తెలుగుదేశం పార్టీకి విరాళాలు ఇచ్చిన పార్టీ నేతలు, పార్టీ అభిమానులు, ఎన్ఆర్ఐలతో కలిసి టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు రాజమండ్రిలో డిన్నర్ చేసి, వారిని అభినందించారు.









మహానాడు ప్రత్యేకం

చైతన్యరథం

https://www.telugudesam.org/

# శక పురుషుడికి శత వందనాలు

## వాడవాడలా ఘనంగా తారకరాముని శత జయంతి వేడుకలు





### బెజవాడలో భారీ ర్యాలీ

మొగల్రాజపురం కేశినేని శివనాథ్ (చిన్ని) కార్యాలయంలో ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీతో పటమట ఎన్టీఆర్ సర్కిల్ వరకు వెళ్లి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని) పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేశారు.



### పెద్దపూడిలో...

అమృతలూరు మండలం పెద్దపూడి గ్రామంలో తెలుగువారిఆత్మగౌరవ రథసారథి స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి కార్యక్రమంలో పాల్గొన్న అమర్తలూరు మండల పార్టీ మాజీ అధ్యక్షులు గొట్టిపాడు భాను గంగాధర్ గారు పెదపూడి తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



### తార్నాక చౌరస్తాలో...

ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా టిడిపి తార్నాక డివిజన్ అధ్యక్షులు గండికోట విజయ్ కుమార్ అధ్వర్యంలో తార్నాక చౌరస్తాలో ఆదివారం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తార్నాక డివిజన్ ప్రధాన కార్యదర్శి జి.ఎం.రమేష్, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి బండి మురళి కృష్ణ, అడ్డగుట్ట డివిజన్ అధ్యక్షులు కాత విజయ్ కుమార్, పేపర్ శ్రీను, రాజేష్, నవీన్, మధు, నితీష్, మహేష్ పాల్గొన్నారు.



### ఉరవకొండలో...

అనంతపురం జిల్లా ఉరవకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించిన నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఉరవకొండ నియోజకవర్గం టీం సభ్యులు




### ఆత్మకూరులో...

ఆత్మకూరు పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ నందు ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు నిర్వహించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.



### యుగపురుషునికి నివాళులర్పించిన 'వడ్డే'

ఎన్టీఆర్ శత జయంతి దినోత్సవాలు ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా అంగరంగ వైభవంగా జరిగాయి. తెలుగుదేశం పార్టీ వడ్డెర సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే వెంకట్, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపాల్ బాబు మహానాడు ప్రాంగణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వడ్డే వెంకట్ మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలకు సమాజంలో గుర్తింపు తెచ్చిన మహనీయుడు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు అని బడుగు, బలహీన వర్గాలు ఎల్లప్పుడూ తెలుగుదేశం పార్టీకి అండగా ఉంటారని తెలిపారు. వడ్డే వెంకట్ వెంట టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపాల్ బాబు, వడ్డెర సంఘం నాయకులు చిలమత్తూరు వెంకటేష్, హిందూపురం అంజలి, రామలక్ష్మి, అమడగూరు రమణ, సాఫ్ట్ వేర్ గని, ఐటీడీపీ పుట్టపర్తి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మంకముతక మంజునాథ్ తెలుగుదేశం పార్టీ వడ్డెర సాధికార సమితి సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ పల్లపు మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.



### తెనాలిలో..

తెనాలి పట్టణ తెలుగుదేశం పార్టీ ఆఫీసులో నందమూరి తారక రామారావు 100వ పుట్టినరోజు సందర్భంగా అన్నగారి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించి కేక్ కటింగ్ చేసిన తెనాలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు.

# యుగ పురుషుడికి ఘన నివాళి

## వాడవాడలా ఘనంగా తారకరాముని శత జయంతి వేడుకలు

### టిడిపిలోకి భారీగా చేరికలు

భీమడోలు మండలంలోని పలు గ్రామాల్లో ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. మిడతా రమేష్, పరసా భావానీ, పరసా గొయ్యిరాజు, కొండేటి జయరాజు, కాసాని రమేష, మిడతా మనికంఠ, కర్రి కిషోర్ రెడ్డి, తాడి మణికంఠ రెడ్డి తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి స్థానిక తెలుగుదేశం నాయకుల సమక్షంలో పసుపు కండువాకప్పి సాదరంగా తెదెపాలోకి ఆహ్వానించారు. అనంతరం సీనియర్ తెలుగుదేశం నాయకులయిన కరణం పెద్దిరాజు, దూసనపూడి పుల్లయ్య నాయుడు, షేఖ్ మీరా, పట్నాల వెంకటేశ్‌ను సన్మానించడం జరిగింది.





మాచర్ల నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు మూడవత్ వబ్రం నాయక్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన టిడిపి నాయకులు, కార్యకర్తలు.



### కొల్లిపరలో...

శకపురుషుడు నందమూరి తారక రామారావు గారి శతజయంతి సందర్భంగా కొల్లిపర మండలపార్టీ కార్యాలయములో కేక్ కట్‌చేసి స్వీట్స్ పంచి పెట్టారు.



ఎన్ టీ ఆర్ శతజయంతి సందర్భంగా రాజమహేంద్రవరం వేమగిరి లో జరిగిన మహానాడు కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, మాజి ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన గారు, రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు భవనం షకీలా రెడ్డి గారి ఆధ్వర్యములో సంప్రదాయం మరియు ప్రజలందరూ బాగుండాలని కోరుకుంటూ బతుకమ్మ లను చేసి జాతీయ అధ్యక్షులు మాన్యశ్రీ చంద్రబాబు నాయుడి గారికి ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమములో రాష్ట్ర అధికార ప్రతినిధి సూర్యదేవర లత, కార్యనిర్వహక కార్యదర్శి లీల పద్మ, తెలుగు మహిళా నాయకురాళ్లు ఉప్పల శాంత, కొణతాల కనక దుర్గ, పొట్రు సరస్వతి, రజనీ, రాజరాజేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

### ఆలపాటి ఆధ్వర్యంలో...

శకపురుషుని శతజయంతి మహోత్సవాల సందర్భంగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో తెనాలిలోని పెమ్మసాని థియేటర్లో సంవత్సరం పాటు జరుగనున్న ఎన్టీఆర్ ఉచిత సినిమా ప్రదర్శనలలో భాగంగా (సోమవారం నుండి శుక్రవారం వరకు) నేడు ఆదివారం శతజయంతి ఉత్సవాలలో ఆఖరి చిత్రంగా మరియు 264వ సినిమాగా దానవీరశూరకర్ణ చిత్రం ప్రదర్శింపబడినది. అధిక సంఖ్యలో విచ్చేసిన ప్రేక్షకులతో హాల్ హౌస్ ఫుల్ అయింది.శత జయంతి సత్కారాల పండుగ (రోజుకొక కళాకారునికి సత్కారం) కార్యక్రమంలో భాగంగా ప్రముఖ రంగస్థలనటి,కళాకారిణి శ్రీమతి దేవరపల్లి భవానిని థియేటర్ కమిటీ ఆధ్వర్యంలో సినీరచయిత సాయిమాధవ్, కొమ్మినేని వెంకటేశ్వరరావు, పెమ్మసానిపోతురాజు, శ్రీఉత్సవకమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి చెరుకుమిల్లిసింగారావు, థియేటర్ కమిటీ సభ్యులు వరుసగా శ్రీసోమవరపు సాంబశివరావు



ఈదర శ్రీనివాసరావు, అయినాలమల్లేశ్వరరావు జగన్, ముప్పానేనిరాఘవరావు, దేవిశెట్టి భాస్కర్, గుమ్మడి ప్రసాద్, ముళ్ళపూడివెంకట్, నల్లూరి శ్రీనివాస్ వసంత యామిని సత్కరించారు. మరియు ఎన్టీఆర్ 100 సంవత్సరాల కేకును కట్ చేసి థియేటర్ కమిటీవారు తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆవులచక్రవర్తి, వేమూరిశేషగిరిరావు, తాడిబోయినహరిప్రసాద్, పిసపాటిరవీంద్ర, ఫణిదపుదుర్గా, వెలగాసుభాష్ తదితరులు పాల్గొన్నారు

### వేమూరులో..

విశ్వ విఖ్యాత నట సార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు శత జయంతి సంబరాలు వేమూరులో ఘనంగా నిర్వహించారు. టిడిపినేత జొన్నలగడ్డ విజయబాబు ఆధ్వర్యంలో వేమూరు పుర వేదిక దగ్గర ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జొన్నలగడ్డ విజయబాబు మాట్లాడుతూ నటుడిగా తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా అన్నీ రకాల పాత్రలు పోషించి మెప్పించారన్నారు.





### కారంపూడిలో..

కారంపూడి పట్టణంలో టీడీపీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు ఆదివారం నిర్వహించారు. భారీ కేకును కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎన్టీరామారావు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



రాజమహేంద్రవరంలో ఉదయగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకుడు కాకర్ల సురేష్ గారిని సన్మానించిన జాతీయ అధ్యక్షులవారు శ్రీ నారా చంద్రబాబునాయుడు.



గన్నవరంలో ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు

# పోటెత్తిన జనప్రవాహం

పోటెత్తిన జన ప్రవాహంతో గోదావరి ప్రాంతం జన గోదావరిగా మారింది.. వేమగిరి అశేష జనావాహినితో జనగిరిగా మార్మోగింది. గోదావరి గడ్డ నుంచి లక్షల మంది టీడీపీ సైన్యం ఎదుట తెలుగుదేశం ఎన్నికల సమర శంఖారావాన్ని పూరించింది. పోటెత్తిన అభిమాన సందోహంతో తెలుగుదేశం మహానాడు సభ గ్రాండ్ సక్సెస్ అయింది. రాజమహేంద్రవరంలో తెదేపా 'మహానాడు' రెండో రోజు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఆదివారం సాయంత్రం ఈదురుగాలులతో భారీగా వర్షం కురిసినప్పటికీ.. వర్షంలో తడుస్తూనే నేతలు ప్రసంగాలు కొనసాగించారు. అటు కార్యకర్తలు సైతం వెనక్కి తగ్గకుండా ప్రసంగాలు విన్నారు.















# ఆత్మీయ పలకరింపు

పోటెత్తిన జన ప్రవాహంతో గోదావరి ప్రాంతం జన గోదావరిగా మారింది.. వేమగిరి అశేష జనావాహినితో జనగిరిగా మార్మోగింది. గోదావరి గడ్డ నుంచి లక్షల మంది టీడీపీ సైన్యం ఎదుట తెలుగుదేశం ఎన్నికల సమర శంఖారావాన్ని పూరించింది. పోటెత్తిన అభిమాన సందోహంతో తెలుగుదేశం మహానాడు సభ గ్రాండ్ సక్సెస్ అయింది. రాజమహేంద్రవరంలో తెదేపా 'మహానాడు' రెండో రోజు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఆదివారం సాయంత్రం ఈదురుగాలులతో భారీగా వర్షం కురిసినప్పటికీ.. వర్షంలో తడుస్తూనే నేతలు ప్రసంగాలు కొనసాగించారు. అటు కార్యకర్తలు సైతం వెనక్కి తగ్గకుండా ప్రసంగాలు విన్నారు.















చైతన్యరథం

https://www.telugudesam.org/

# మహానాడు గ్రాండ్ సక్సెస్

పోటెత్తిన జన ప్రవాహంతో గోదావరి ప్రాంతం జన గోదావరిగా మారింది.. వేమగిరి అశేష జనావాహినితో జనగిరిగా మార్మోగింది. గోదావరి గడ్డ నుంచి లక్షల మంది టీడీపీ సైన్యం ఎదుట తెలుగుదేశం ఎన్నికల సమర శంఖారావాన్ని పూరించింది. పోటెత్తిన అభిమాన సందోహంతో తెలుగుదేశం మహానాడు సభ గ్రాండ్ సక్సెస్ అయింది. రాజమహేంద్రవరంలో తెదేపా 'మహానాడు' రెండో రోజు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఆదివారం సాయంత్రం ఈదురుగాలులతో భారీగా వర్షం కురిసినప్పటికీ.. వర్షంలో తడుస్తూనే నేతలు ప్రసంగాలు కొనసాగించారు. అటు కార్యకర్తలు సైతం వెనక్కి తగ్గకుండా ప్రసంగాలు విన్నారు.















మహానాడు ప్రత్యేకం

చైతన్యరథం
https://www.telugudesam.org/



విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగుజాతి ఆత్మగౌరవ నినాదం దేశమంతా మారుమోగించిన మహానాయకుడు నందమూరి తారకరామారావు గారి జయంతి సందర్భంగా ఆ మహనీయుడిని స్మరిస్తూ నివాళులు అర్పిస్తున్నాను.

- నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

# ప్రజల ఆరాధ్య దైవం ఎన్టీఆర్

## రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు

## పలుచోట్ల అన్నదానాలు, ర్యాలీలు

ఎన్టీఆర్ శయజయంతి ఉత్సవాలు తెలుగురాష్ట్రాల్లో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలు వేసి టిడిపి శ్రేణులు నివాళు ర్పించారు. ఎన్టీఆర్ గొప్పతనాన్ని, పేదవారికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా పలుచోట్ల కేక్ కట్ చేశారు. అన్నదానాలు నిర్వహించారు. ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని అధికారంలోకి తీసుకోస్తామని కార్యకర్తలు ప్రతినబూనారు.





**కళ్యాణదుర్గంలో....**

మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయు చౌదరి వ్యక్తిగత కార్యాలయం నందు ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం జెండాను ఎగురువేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వెండితెర పై అందాల రాముడు, ప్రజాజీవితంలో సంక్షేమ రాముడు, సినీ, రాజకీయ రంగాలను శాసించిన గొప్ప వ్యక్తి కీ. శే. నందమూరి తారక రామారావు అని నివాళులర్పించారు. శతజయంత సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి ఉన్నం ఉదయ్ భాస్కర్ చౌదరి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం మండల కన్వీనర్ గోళ్ల వెంకటేశులుతో తెలుగుదేశం జెండా ఎగురవేసి, టిడిపి నాయకులు కేక్ కట్ చేసి ఆ మహనీయుని స్మృతికి నివాళులర్పించారు. కుందుర్పి మండల కేంద్రంలో మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయు చౌదరి ఆదేశం మేరకు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు శత జయంతి సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఆ యుగపురుషుడికి ఘన నివాళు లర్పించారు. కళ్యాణదుర్గం మండలం గరుడాపురం గ్రామంలో తెలుగు సినీ పరిశ్రమలో వెలుగు వెలిగిన కథానాయకుడు, రాజకీయాలకు సరికొత్త అర్థం చెప్పిన మహానాయకుడు, స్వర్గీయ నందమూరి తారక రామారావు శత జయంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి గరుడాపురం టిడిపి నాయకులు, కార్యకర్తలు పూలమాల వేసి వారి స్మృతికి ఘనంగా నివాళులర్పించారు.



**పెనుకొండలో...**

శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ నియోజక వర్గం పెనుకొండ పట్టణంలోని సవితమ్మ కార్యాలయం వద్ద ఎన్టీఆర్ శత జయంతి వేడుకలను టీడీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నందమూరి తారక రామారావు 100వ శతజయంతి వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసి ఎన్టీఆర్ అమరహే అంటూ నినాదాలు చేశారు.

**పుంగనూరులో...**

ప్రజల ఆరాధ్య దైవం ఎన్టీఆర్ అని పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లి టిడిపి నాయకులు తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండు కూడలిలో ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పేద ప్రజల కోసం ఆయన ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ను కల్పించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు.

**మార్కాపురంలో...**

ప్రకాశం జిల్లా మార్కాపురంలో మాజీ ముఖ్యమంత్రి దివంగనేత నందమూరి తారక రామారావు శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక దోర్నాల బస్టాండ్ సెంటర్ నందు ఎన్టీ రామారావు విగ్రహానికి టిడిపి నాయకులు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం టిడిపి పార్టీ కోసం కృషి చేస్తున్న సీనియర్ నాయకులను ఘనంగా సన్మానించారు.

**వెలిగండ్లలో...**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు శత జయంతి వేడుకలను టిడిపి నాయకులు వెలిగండ్లలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు.

**ఎర్రగొండపాలెంలో....**

నటకిరీటి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు శత జయంతి వేడుకలు ఎర్రగొండపాలెంలో టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. సీనియర్ నాయకులు కామేపల్లి వెంకటేశ్వర్లు, తోట మహేష్ నాయుడు, సత్యనారాయణ గౌడ్, మల్లికార్జున రావ్, కొత్తమాసు సుబ్రహ్మణ్యం, మ్యాక్స్ మస్తాన్ వలి, బాస్కర్ లతో పాటు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.





చైతన్యరథం
https://www.telugudesam.org/

# జన గోదావరి

పోటెత్తిన జన ప్రవాహంతో గోదావరి ప్రాంతం జన గోదావరిగా మారింది.. వేమగిరి అశేష జనావాహినితో జనగిరిగా మార్మోగింది. గోదావరి గడ్డ నుంచి లక్షల మంది టీడీపీ సైన్యం ఎదుట తెలుగుదేశం ఎన్నికల సమర శంఖారావాన్ని పూరించింది. పోటెత్తిన అభిమాన సందోహంతో తెలుగుదేశం మహానాడు సభ గ్రాండ్ సక్సెస్ అయింది. రాజమహేంద్రవరంలో తెదేపా 'మహానాడు' రెండో రోజు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఆదివారం సాయంత్రం ఈదురుగాలులతో భారీగా వర్షం కురిసినప్పటికీ.. వర్షంలో తడుస్తూనే నేతలు ప్రసంగాలు కొనసాగించారు. అటు కార్యకర్తలు సైతం వెనక్కి తగ్గకుండా ప్రసంగాలు విన్నారు.



జనగిరి

యువనేత అభివాదం





అధినేతకు గజమాల



మహానాడు ప్రత్యేకం

చైతన్యరథం

https://www.telugudesam.org/



ఆంధ్రుల ఆరాధ్యదైవం, విశ్వవిఖ్యాత నట సార్వభౌముడిగా తెలుగువారి గుండెల్లో కొలువై ఉన్న దేవుడు, ఆత్మగౌరవ నినాదంతో తెలుగుదేశం పార్టీ స్థాపించి బడుగుబలహీన వర్గాలకు అండగా నిలిచిన మహనీయుడు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారి శత జయంతి సందర్భంగా వారికివే మా ఘన నివాళులు. - వంగలపూడి అనిత

# ఎన్టీఆర్ జీవితం స్ఫూర్తిదాయకం



ప్రజాకర్షక పథకాలకు ఆద్యుడైన నందమూరి తారకరామారావు జీవితం స్ఫూర్తిదాయకమని గుడా మాజీ ఛైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ అన్నారు. ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా రాజమండ్రిలోని గన్ని కృష్ణ నివాసం వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి గన్ని కృష్ణ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ పతాకాన్ని పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ ఎగురవేశారు. అనంతరం గన్ని కృష్ణ మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర రంగంలో తిరుగులేని నటుడిగా అంతర్జాతీయంగా ప్రేక్షకుల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాందించి తెలుగు ప్రజల కష్టాలు, బాధలు చూసి రాజకీయాలలో అడుగు పెట్టిన ఎన్టీఆర్ రికార్డు సాధిస్తూ కేవలం తొమ్మిది నెలల కాలంలో పార్టీని అధికారంలోకి తెచ్చి ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి 'సమాజమే దేవాలయం - ప్రజలే నా దేవుళ్ళు' అన్న సిద్ధాంతంతో నీతిమంతమైన పాలన అందించారని కొనియాడారు. ఎన్టీఆర్ శత జయంతి స్ఫూర్తితో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని కోరారు.

## తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్: బండారు

తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు అని రాష్ట్ర టీడిపి ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు శతజయంతిని పురస్కరించుకుని డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు. స్థానిక బస్టాండ్ సెంటర్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి బండారు సత్యానంద రావు పార్టీ నేతలతో పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టారన్నారు. రెండు రూపాయల కిలో బియ్యం, జనతా వస్త్రాలు, మరెన్నో సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందించారన్నారు. రైతులకు సింగిల్ విండో పథకం ద్వారా రైతులకు ఎంతో మేలు చేకూర్చి రైతు బాంధవుడుగా ఎన్టీఆర్ నిలిచారని బండారు అన్నారు. ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పెన్షన్ పెన్షన్ నేటికీ 2750/-



రూపాయలు పేద ప్రజలకు అందుతుంది. పేద ప్రజల కొరకు ఆయన ప్రవేశపెట్టిన పథకాలే నేటికీ అమలు జరుగుతున్నాయంటే పేద ప్రజల గురించి ఎన్టీఆర్ రూప కల్పన చేసిన ఆలోచన విధానం ఆచరణీయత్మకమని అన్నారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్ , బూసి భాస్కరరావు, గుబ్బల మూర్తి, ధర్నాల రామకృష్ణ , ముత్యాల బాబ్జి, బండారు సత్తిబాబు, బీర ఇసాక్, ఎల్లమిల్లి జగన్ మోహన్, కముజు వెంకటేశ్వరరావు, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

### ఎన్టీఆర్ జయంతి సందర్భంగా టీడీపీ ర్యాలీ

మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు శత జయంతి సందర్భంగా ఆదివారం టీడీపీ శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి స్వగృహం నుండి ఎన్టీఆర్ చిత్రపటంతో ప్రధాన వీధుల గుండా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వరకు ఎన్టీఆర్ అమర్ హై అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బసలదొడ్డి ఈరన్న, ఏసేపు, మల్లికార్జున, మీ సేవ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# దారి మళ్లించిన నిధులు సర్పంచులకు ఇవ్వాల్సిందే: వైవీబీ

రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించిన రూ..8660 కోట్లు మా సర్పంచులకు తిరిగి ఇవ్వాల్సిందే అని వై.వి.బి. రాజేంద్రప్రసాద్ మరియు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం మరియు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ ఆదేశానుసారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో ఏలూరు నగరంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా సర్పంచుల సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా వై.వి.బి. రాజేంద్రప్రసాద్ మరియు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వై.వి.బి.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ "ప్రస్తుతం రాష్ట్రంలో గ్రామానికి సేవ చేద్దామని ఎన్నో ఆశలతో, ఆశయాలతో సుమారు రెండు సంవత్సరాల క్రితం ఎన్నికై వచ్చిన సర్పంచులు పలు ఇబ్బందులు పడుతున్నారని, 73,74వ రాజ్యాంగ సవరణ చట్టాల ద్వారా సర్పంచులకు రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వవలసిన నిధులు, విధులు అధికారాలను ఇవ్వకపోగా, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ( 2018-2019 నుంచి 2021-2022 వరకు) 14,15 వ ఆర్థిక సంఘం నిధులు రూ..8660 కోట్లను దారి మళ్లించేసుకొని తన సొంత అవసరాలకు రాష్ట్ర ప్రభుత్వం వాడేసుకోవడంతో గ్రామాలు నిర్వీర్యమైపోతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం పై రాజేంద్రప్రసాద్ మండిపడ్డారు. అలాగే క్రొత్తగా కేంద్రం నుంచి రావాల్సిన రూ..2020 కోట్ల రూపాయలు రాష్ట్రానికి వచ్చినాయా ? ఒకవేళ వస్తే గతంలో రూ..8660 కోట్ల ను దారి మళ్లించి వేసినట్లే ఈ డబ్బులను కూడా దారి మళ్లించి మీ సొంత అవసరాలకు వాడుకున్నారా చెప్పాలని రాష్ట్ర



ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలోని గ్రామపంచాయతీల విద్యుత్ బిల్లులు మరియు క్లాప్ మిత్రాల జీతాలు సర్పంచులు ఎవరూ కట్టవద్దని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి.రాజేంద్రప్రసాద్ మరియు ఆం.ప్ర. సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి వానపల్లి లక్ష్మీ ముత్యాలరావులు పిలుపునిచ్చారు. గ్రామ సచివాలయాల పేరుతో ఎమ్మెల్యేలకు ఇస్తున్న 20 లక్షల రూపాయలు గ్రామపంచాయతీలోకి ఇచ్చి సర్పంచుల ద్వారానే అభివృద్ధి చేయాలి. జాతీయ ఉపాధి హామీ పథకం కింద వచ్చే కేంద్ర నిధులను ఉపాధి హామీ చట్టం 2006 ప్రకారం, కేంద్ర ప్రభుత్వ గైడ్లైన్స్ ప్రకారం గతంలో మాదిరే గ్రామ పంచాయతీలకు, సర్పంచులకుఇవ్వాలి. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో 12,918 గ్రామపంచాయతీలకు పంపించిన 14వ ఆర్థిక సంఘం నిధులు 2018 - 19 సంవత్సరానికి రూ..1729.23 కోట్లు, 2019 - 20 సంవత్సరానికి రూ..2336.58 కోట్లు మరియు 15 వ ఆర్థిక సంఘం నిధులు 2020 - 21 సంవత్సరానికి రూ..2625 కోట్లు, 2021 - 22 సంవత్సరానికి రూ..1938 కోట్లు మొత్తం కలిపి రూ..8660 కోట్ల రూపాయలు మా గ్రామపంచాయతీల పి.ఎఫ్.ఎం.ఎస్ అకౌంట్లో కనిపించడం లేదు. జీరో బ్యాలెన్స్ చూపిస్తున్నాయి. ఆ నిధులు రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించి తన సొంత పథకాలకు, సొంత అవసరాలకు వాడి వేసుకుంది. అదేమంటే విద్యుత్ బకాయిల కింద జమ చేసుకున్నామని ప్రభుత్వం కుంటి సాకులు చెబుతోంది. ఇది అన్యాయం. పంచాయతీలకు 1984 నుంచి ఉచితంగా విద్యుత్తు ని అన్ని ప్రభుత్వాల సీఎంలు ఎన్టీఆర్, చంద్రబాబు గారు, వై.యస్.ఆర్ లు ఇచ్చారు. ఇప్పుడు అవన్నీ కట్టమంటే ఎలా? కనుక ఇది ప్రభుత్వ దోపిడీ. ఇది అన్యాయం. కనుక మా నిధులు మాకు వెంటనే ఇవ్వాలి. ఆ మొత్తం 8660 కోట్ల రూపాయల నిధులను మా గ్రామ పంచాయతీలకు తిరిగి జమ చేయాలి. మొత్తం 12 డిమాండ్లు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు కడలి గోపాలరావు, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ గౌరవ సలహాదారులు పిల్లి సత్తిరాజు, రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి పగడాల రమేష్ (వైసీపీ), రాష్ట్ర సర్పంచుల సంఘం అధికార ప్రతినిధి గల్లా తిమోతి (జనసేన పార్టీ)సింగంశెట్టి సుబ్బరామయ్య ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు,వానపల్లి ముత్యాలరావు కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్, చుక్కా ధనుంజయ యాదవ్ అధ్యక్షులు చిత్తూరు జిల్లా పంచాయతీరాజ్ చాంబర్, పంచాయతీరాజ్ ఛాంబర్ నాయకురాలు నూర్జహాబేగం మరియు సర్పంచులు పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



ఢిల్లీకి సహకారం అందించిన తెలంగాణ సీఎంకు ధన్యవాదాలు. నాన్ బీజేపీ సర్కార్లను కూల్చివేయడం బీజేపీకి అలవాటుగా మారింది. నాన్ బీజేపీ పార్టీలు అన్నీ ఒక్కటి అయితేనే బీజేపీ ఢీకొట్టగలం. దేశ ప్రజల్లో విశ్వాసం నింపాలి. ఆజాదీని రక్షించుకోవాలంటే మోదీని ఓడించాలి. -కేజ్రీవాల్

# కొత్త పార్లమెంట్ జాతికి అంకితం

**వివిధ అధీనాల అర్చకుల ఆశీర్వాదాలతో...**

**ఊరేగింపులో ప్రధాన ఆకర్షణ 'సెంగోల్'**

**సంప్రదాయ దుస్తుల్లో ప్రధాని మోదీ**

**విపక్షాల గైర్హాజరు**

అత్యంత ఆధునిక సాంకేతికతలతో నిర్మించిన నూతన పార్లమెంట్ భవనాన్ని ఆదివారం ప్రధాని నరేంద్ర మోదీ జాతికి అంకితం చేశారు. అంతకు ముందు రాజదండం సెంగోల్‌ను ఊరేగింపుగా తీసుకొచ్చి తమిళనాడులోని వివిధ అధీనాల ప్రధాన అర్చకుల నుంచి ఆశీర్వాదం తీసుకున్నారు. పవిత్ర సెంగిల్ ఎదుట ప్రధాని నరేంద్ర మోదీ సాష్టాంగ నమస్కారం చేశారు. ఈ కార్యక్రమం ఆసాంతం ప్రధాని వెంట లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఉన్నారు. సెంట్రల్ సెక్ట్, ఉద్యోగ్ భవన్ మెట్రో స్టేషన్లలోని అన్ని ప్రవేశ, నిష్క్రమణ గేట్లను ప్రయాణికుల రాకపోకల కోసం మూసివేసినట్లు పిటిఐ నివేదించింది. కొత్త పార్లమెంట్ భవన ప్రారంభోత్సవానికి గుర్తుగా ప్రధాని మోదీ హవాన్ చేస్తున్నప్పుడు తమిళనాడులోని అధీనంలోని పూజారులు 'సెంగోల్'కు పుష్పాలు సమర్పించారని పిటిఐ నివేదించింది. ఆదివారం ఉదయం కొత్త పార్లమెంట్ భవనాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించి, లోక్‌సభ ఛాంబర్‌లో చారిత్రక సెంగోల్‌ను ఏర్పాటు చేశారు. సంప్రదాయ దుస్తులు ధరించి మోదీ పార్లమెంటు ప్రాంగణంలోని గేట్ నంబర్ 1 నుంచి నడిచి వచ్చారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఆయనకు స్వాగతం పలికారు.

కర్ణాటకలోని శృంగేరి మఠం నుంచి అర్చకుల వేద



మంత్రోచ్ఛారణల మధ్య కొత్త పార్లమెంటు భవన ప్రారంభోత్సవాన్ని ఆశీర్వదించడానికి ప్రధానమంత్రి 'గణపతి హెూమం' నిర్వహించారు. ఆ తర్వాత 'నాదస్వరం' రాగాలు, వేద మంత్రోచ్ఛారణల మధ్య సెంగోల్‌ను ఊరేగింపుగా కొత్త పార్లమెంటు భవనానికి తీసుకెళ్లారు లోక్‌సభ ఛాంబర్‌లోని స్పీకర్ కుర్చీకి కుడి వైపున ఉన్న ప్రత్యేక ఎన్‌క్లోజర్‌లో దాన్ని ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, జైశంకర్, అశ్విని వైష్ణవ్, మన్సుఖ్ మాండవ్య, జితేంద్ర సింగ్, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా పలువురు కేంద్ర మంత్రులు పాల్గొన్నారు. కొత్త పార్లమెంట్ భవన నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన కొంతమంది కార్మికులను ప్రధాని శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని బహుళ విశ్వాస ప్రార్థన కూడా జరిగింది. అనంతరం స్పీకర్‌తో పాటు మరికొందరు ఉన్నతాధికారులు పాత పార్లమెంట్ భవనానికి వెళ్లారు. టాటా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ నిర్మించిన కొత్త పార్లమెంట్ భవనంలో భారతదేశ ప్రజాస్వామ్య వారసత్వాన్ని ప్రదర్శించడానికి గొప్ప రాజ్యాంగ మందిరం, ఎంపీల కోసం లాంజ్, లైబ్రరీ, బహుళ కమిటీ గదులు, డైనింగ్ ఏరియాలు, విశాలమైన పార్కింగ్ స్థలం ఏర్పాటుచేశారు.

త్రిభుజాకారంలో నాలుగు అంతస్తుల భవనం 64,500 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించారు. ఈ భవనంలో మూడు ప్రధాన ద్వారాలున్నాయి. వాటికి జ్ఞాన్ ద్వార్, శక్తి ద్వార్, కర్మ ద్వార్ అని నామకరణం చేశారు. ఇందులో వీఐపీలు, ఎంపీలు, సందర్శకులకు ప్రత్యేక ప్రవేశాలు ఉంటాయి. కొత్త భవనం కోసం ఉపయోగించే మెటీరియల్‌ను దేశంలోని వివిధ ప్రాంతాల నుండి సేకరించారు. టేకువుడ్ మహారాష్ట్రలోని నాగ్‌పూర్ నుంచి, ఎరుపు, తెలుపు ఇసుకరాయిని రాజస్థాన్‌లోని సర్మతుర నుంచి, దేశ రాజధానిలోని ఎర్రకోట, హుమాయూన్ సమాధి కోసం ఇసుకరాయి కూడా సర్మతుర నుండి సేకరించారు. ఒక విధంగా ప్రజాస్వామ్య దేవాలయాన్ని నిర్మించడానికి దేశం మొత్తం కలిసి వచ్చిందని, తద్వారా ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ నిజమైన స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని ఒక అధికారి తెలిపారు. కొత్త భవనంలోని ఫర్నిచర్ ముంబైలో రూపొందించారు. అశోక చిహ్నం కోసం సామాగ్రిని మహారాష్ట్రలోని ఔరంగాబాద్, రాజస్థాన్‌లోని జైపూర్ నుండి సేకరించారు. కొత్త పార్లమెంటు భవనంలో లోక్‌సభ ఛాంబర్‌లో 888 మంది, రాజ్యసభ ఛాంబర్‌లో 300 మంది సభ్యులు సౌకర్యవంతంగా కూర్చోవచ్చు. ఉభయ సభల ఉమ్మడి సభ జరిగితే, మొత్తం 1,280 మంది సభ్యులు. అయితే, ప్రజాస్వామ్య దేవాలయంగా చెప్పుకునే ఈ కార్యక్రమానికి దేశంలోని ప్రతిపక్షాలకు చెందిన దాదాపు 20 పార్టీలు గైర్హాజరయ్యాయి.

## ఉదయనిధి స్టాలిన్ ఫౌండేషన్ ఆస్తుల స్తంభన



ఉదయనిధి స్టాలిన్ ఫౌండేషన్ రూ. 34 లక్షలను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అటాచ్ చేసింది. తమిళనాడు వ్యాప్తంగా వివిధ స్థిరాస్తులను తాత్కాలికంగా అటాచ్ చేసినట్లు, వాటి విలువ రూ. 36.3 కోట్లు మరియు అదనంగా రూ. మనీలాండరింగ్ కేసు విచారణకు సంబంధించి ఉదయనిధి స్టాలిన్ ఫౌండేషన్ బ్యాంక్ ఖాతాలో 34.7 లక్షలు లభ్యమయ్యాయి. వాస్తవానికి రూ.300 కోట్ల మేర మోసం జరిగినట్లు ఈడీ పేర్కొంది. ఈ కేసు పొన్నియన్ సెల్వన్ 1, 2 నిర్మాతలైన లైకా ప్రొడక్షన్స్‌తో ముడిపడి ఉంది. లైకా గ్రూప్ కూడా ఆరోపించిన గ్రూప్, దాని సంస్థలకు ఎటువంటి శ్రద్ధ లేదా హేతుబద్ధత లేకుండా ఇతర పెట్టుబడులు / రుణాలు చేసిందని, అందువల్ల అనుకున్న దానికంటే మోసం ఎంతో ఎక్కువని, వాస్తవానికి రూ. 300 కోట్లు అని తమ దర్యాప్తులో తేలిందని ఈడీ తెలిపింది. 'దీని ఫలితంగా గత నెల 27, ఈనెల 16న నిందితులు, ఫిర్యాదుదారులకు సంబంధించిన సంస్థలపై సోదాలు జరిగాయని, ఇప్పటికే ఈడీ దగ్గరున్న డిజిటల్ సాక్ష్యాలు, పత్రాలు, ఆస్తులు, అనుమానాస్పద నగదు, హవాలా లావాదేవీల రూపంలో వివిధ నేరారోపణ సాక్ష్యాలు సేకరించింది

## కొత్త పార్లమెంట్‌కు రెజ్లర్ల మార్చ్: అదుపులోకి!

ఒలింపియన్లు, కామన్వెల్త్ గేమ్స్ ఛాంపియన్లు సహా భారత అగ్రశ్రేణి రెజ్లర్లు కొత్తగా ప్రారంభించిన పార్లమెంటు భవనం వెలుపల నిరసన ప్రదర్శనకు ప్రయత్నించినందుకు ఆదివారం అరెస్టు చేశారు. లైంగిక వేధింపులు, బెదిరింపు ఆరోపణలపై రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ బ్రిజ్ భూషణ్ సింగ్‌ను అరెస్టు చేయాలని అథ్లెట్లు డిమాండ్ చేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ అధికార బీజేపీ సభ్యుడు, రెజ్లింగ్ ఫెడరేషన్ చీఫ్ ఆరోపణలను ఖండించారు. గత నెల నుంచి న్యూ ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో ర్యాలీ చేస్తున్న అథ్లెట్ల పెద్ద ఉద్యమంలో భాగంగా ఈ నిరసన జరిగింది.

కొత్త పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవం, రెజ్లర్లచే నిర్వహించబడుతున్న 'మహిళా మహాపంచాయత్' (మహిళల మహాసభ) కోసం భద్రతా చర్యల్లో భాగంగా సెంట్రల్ ఢిల్లీలో వేలాది మంది పోలీసు సిబ్బందిని మోహరించారు. ఢిల్లీ మెట్రోలోని సెంట్రల్ సెక్రటేరియట్, ఉద్యోగ్ భవన్ స్టేషన్లలోని



అన్ని ప్రవేశ, నిష్క్రమణ గేట్లను కూడా అధికారులు మూసివేశారు. అదనపు పోలీసు మోహరింపు, బహుళ బారికేడ్లు, క్షుణ్ణంగా వాహన తనిఖీలతో జాతీయ రాజధాని చుట్టూ భద్రతను కట్టుదిట్టం చేశారు. శాంతిభద్రతలను కాపాడేందుకు దేశ రాజధాని, దాని సరిహద్దు ప్రాంతాల్లో ఇంటెన్సివ్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు సీనియర్ పోలీసు అధికారి ఒకరు సూచించారు.

### శవపేటికతో పోల్చిన ఆర్‌జేడీపై కేసు :బీజేపీ డిమాండ్

కొత్త పార్లమెంటు భవనం ఆకారాన్ని శవపేటికతో పోలుస్తూ చేసిన ట్వీట్‌పై రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జేడీ)పై బీజేపీ విరుచుకుపడింది, ట్విట్టర్ పోస్ట్ వెనుక ఉన్న వారిపై దేశద్రోహం కేసు పెట్టాలని పేర్కొంది. రాజ్యసభ ఎంపీ, బిహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి సుశీల్ కుమార్ మోదీ 'ఇంతకంటే దురదృష్టం ఏముంది? వారికి మెదడు లేదు. ఈ కొత్త పార్లమెంటు భవనం ప్రజల డబ్బుతో నిర్మించింది. ఈ భవనంలోనే పార్లమెంటు కార్యకలాపాలకు హాజరవుతారని, ఆర్‌జేడీ పార్లమెంటును శాశ్వతంగా బహిష్కరించాలని నిర్ణయించుకుందా? వారి ఎంపీలు లోక్‌సభ, రాజ్యసభకు రాజీనామా చేస్తారా?' అని ప్రశ్నించారు. 'వారు శవపేటిక చిత్రాన్ని ఉపయోగించారు. ఇంతకంటే అగౌరవం ఏముంటుంది? ఇది రాజకీయ పార్టీల చౌకబారు బుద్ధిని చూపుతుంది. కొత్త పార్లమెంటును జాతికి అంకితం చేస్తున్నప్పుడు ఇది దేశానికి గర్వకారణం. అలాంటి వారిపై దేశద్రోహం కేసు నమోదు చేయాలి" అని మోదీ అన్నారు.

### ప్రధాని ప్రారంభించడం ముదావహం: రాష్ట్రపతి ముర్ము

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కొత్త పార్లమెంటు భవనాన్ని ప్రారంభించడాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదివారం స్వాగతించారు. ఇది యావత్ దేశానికి గర్వకారణమని, ఎనలేని సంతోషకరమైన విషయమని అన్నారు. నూతన పార్లమెంట్ భవన ప్రారంభోత్సవం దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖితమవుతుందని ప్రారంభోత్సవ సందర్భంగా రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. 'నూతన పార్లమెంటు భవనం ప్రారంభోత్సవం భారతదేశ ప్రజలందరికీ గర్వకారణం, సంతోషకరమైన విషయం" అని ఆమె తన సందేశంలో పేర్కొన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



"చైనా, డీఆర్‌సీ సంప్రదాయ మిత్రదేశాలు. సహకారాన్ని, సంక్షేమాన్ని ప్రోత్సహిస్తాం. ఆర్థిక, వాణిజ్య, మౌలికవసతులు, వైద్యసంరక్షణ తదితర రంగాల్లో ఇరుదేశాలు కలిసి పనిచేస్తాయి. సంప్రదాయ మైత్రి, సహకార బంధాన్ని బలపరుచుకోవాలి — జిన్‌పింగ్, చైనా అధ్యక్షుడు

# తాత్కాలిక ఉపశమనం!

### బైడెన్, మెక్‌కార్తీల 'రెండేళ్ల' ఒప్పందం
### ఇక కాంగ్రెస్ ఆమోదమే తరువాయి



అమెరికా రుణ పరిమితిని పెంచడానికి అధ్యక్షుడు జో బైడెన్, హౌస్ స్పీకర్ కెవిన్ మెక్‌కార్తీ తాత్కాలిక ఒప్పందానికి అంగీకరించారు. వారిద్దరి మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం అమెరికా రుణపరిమితిని రెండేళ్ల పాటు పెంచుతుంది. అయితే ఖర్చుల విషయంలో కొంతమేరకు పరిమితి పాటిస్తారు. ఈ ఒప్పందాన్ని యథాతథంగా కాంగ్రెస్ ఆమోదిస్తుందా లేదా అనేదే ప్రస్తుతం తలెత్తుతున్న ప్రశ్న. ఈ అనిశ్చితి తొలగిపోతేగానీ అమెరికా రుణ పరిమితిపై ఉన్న ఆందోళన ప్రస్తుతానికి తొలగిపోదు. . హౌస్ స్పీకర్ కెవిన్ మెక్‌కార్తీ, అమెరికా, వాషింగ్టన్ డీసీలోని కాపిటల్ హిల్‌లో శనివారం బైడెన్ 'సూత్రప్రాయంగా ఒప్పందం' కుదుర్చుకున్న తర్వాత వార్తా సమావేశంలో మాట్లాడారు. యుఎస్ ప్రెసిడెంట్ జో బిడెన్ మరియు హౌస్ స్పీకర్ కెవిన్ మెక్‌కార్తీ ఫెడరల్ ప్రభుత్వ 3.4 ట్రిలియనను డాలర్ల రుణ పరిమితిని గడువు కంటే ముందుగానే పెంచడానికి తాత్కాలిక ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ఏదేమైనప్పటికీ, మెక్‌కార్తీ శనివారం ఈ ఒప్పందాన్ని వివరించారు. ఇది సంపూర్ణంగా ఉండకపోవచ్చని, ఎటువంటి వేడుకలు లేకుండా ఉండవచ్చని సూచించింది. చర్చల చేదు కాలవ్యవధికి సూచన. యునైటెడ్ స్టేట్స్ ముగిసేలోపు కాంగ్రెస్ ఆమోదం పొందడం తరువాత సమస్య కానుంది. డెమొక్రాటిక్ అధ్యక్షుడు, రిపబ్లికన్ స్పీకర్ 90 నిమిషాల టెలిఫోన్ కాల్ తర్వాత సూత్రప్రాయంగా ఒప్పందం కుదుర్చుకున్నారు. తాను అమెరికా అధ్యక్షుడు బైడెన్‌తో జరిపిన ఫోన్ చర్చల సందర్భంగా దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అంగీకారానికి వచ్చామని మెక్‌కార్తీ చెప్పారు. రాయిటర్స్ వార్తా సంస్థ ప్రకారం, ఈ ఒప్పందం రెండు సంవత్సరాల పాటు రుణ పరిమితిని పెంచుతుంది. ఆదివారం నాటికి ముసాయిదా బిల్లు రూపొందిస్తామని, బైడెన్‌తో మాట్లాడి బుధవారం ఒప్పందంపై ఓటింగ్ చేయాలని భావిస్తున్నట్లు కార్తీ చెప్పారు. ఈ ఒప్పందం ఆర్థికంగా అస్థిరపరిచే డిఫాల్ట్‌ను నివారిస్తుంది. 222-213 రిపబ్లికన్ మెజారిటీతో మరియు సెనేట్ 51-49 డెమొక్రాటిక్ మెజారిటీతో సభను క్లియర్ చేయగల రాజీని కనుగొనడంలో సఫలం సాధిస్తే ఇప్పటికి అమెరికా డిఫాల్ట్ నుంచి తాత్కాలికంగా బయటపడగలదు. సుదీర్ఘ ప్రతిష్టంభన ఆర్థిక మార్కెట్లను భయపెట్టింది. స్టాక్స్‌పై ఒత్తిడి పెరిగింది. కొన్ని బాండ్ల విక్రయాల్లో అమెరికా రికార్డు స్థాయిలో అధిక వడ్డీ రేట్లను చెల్లించవలసి వచ్చింది. డిఫాల్ట్ చాలా భారీ నష్టాన్ని తీసుకుంటుంది. ఆర్థికవేత్తలు దేశాన్ని మాంద్యంలోకి నెట్టడం, ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కదిలించడం, నిరుద్యోగం పెరుగుదలకు దారితీస్తుందని చెప్పారు. వాషింగ్టన్‌లో డెమొక్రాటిక్ ప్రెసిడెంట్, సెనేట్ రిపబ్లికన్ నేతృత్వంలోని హౌస్ కూడా ఉన్నప్పుడు 2011లో దేశం చివరిసారిగా డిఫాల్ట్‌కు చేరుకుంది. కాంగ్రెస్ చివరికి డిఫాల్ట్‌ను నివారించింది. అయితే ఆర్థిక వ్యవస్థ భారీ షాక్‌లను చవిచూసింది. అగ్రశ్రేణి క్రెడిట్ రేటింగ్‌ను మొదటిసారిగా డౌన్‌గ్రేడ్ చేయడం, ఒక ప్రధాన స్టాక్ అమ్మకం వంటివి ఉన్నాయి.

## పాక్‌లో ఆత్మాహుతి దాడి: 19 మంది భద్రతా సిబ్బందికి గాయాలు



ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దులోని వాయువ్య పాకిస్తాన్‌లోని అల్లకల్లోల గిరిజన జిల్లాలో శనివారం జరిగిన మోటార్ సైకిల్ వాలా ఆత్మాహుతి దాడిలో 19 మంది భద్రతా సిబ్బంది తీవ్రంగా గాయపడ్డారు. ఆత్మాహుతి దళానికి చెందిన వ్యక్తి మోటారు సైకిల్‌తో భద్రతాసిబ్బంది వారి కాన్వాయ్‌పై దాడిచేయడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. భద్రతా దళాల కాన్వాయ్ ఖైబర్ పఖ్తున్‌ఖ్వా ప్రావిన్స్‌లోని డిఐ ఖాన్ నుంచి దక్షిణ వజీరిస్థాన్‌లోని అస్మాన్ మాంజా ప్రాంతానికి వెళుతుండగా ఆత్మాహుతి బాంబర్ వారిపై దాడి చేసినట్లు బిడిఎస్ (బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్) ఇన్‌ఛార్జ్ ఇనాయతుల్లా టైగర్ తెలిపారు. భద్రతా బలగాలకు చెందిన ఇద్దరు సభ్యుల పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. మొత్తం ప్రాంతాన్ని భద్రతాదళాలు చుట్టుముట్టాయి. దాడిపై దర్యాప్తు ప్రారంభించాయి. దాడికి బాధ్యులమని ఎవరూ ప్రకటించలేదు. జనవరి 30న పెషావర్‌లోని మసీదులో మధ్యాహ్నం ప్రార్థనల సమయంలో తాలిబాన్ ఆత్మాహుతి బాంబర్ తనను తాను పేల్చుకున్నాడు. 101 మంది మరణించారు. 200 మందికి పైగా గాయపడ్డారు.

## శతవసంతాల హెన్రీ కిసింజర్



అమెరికా మాజీ స్టేట్ మంత్రి హెన్రీ కిస్సింజర్ శనివారంతో 100 ఏళ్లు పూర్తి చేసుకున్నారు. కిసింజర్ జీవితమంతా వివాదాస్పదంగానే నడిచింది. నాజీ జర్మనీ నుంచి పారిపోయిన యుక్తవయసులోని యూదు శరణార్థి. నిక్సన్, ఫోర్డ్ ఆధ్వర్యంలో జాతీయ భద్రతా సలహాదారుగా, దేశ కార్యదర్శిగా పాప్ ఐకాన్‌గా మారాడు. 1970వ దశకంలో అతను చేస్తున్న అసలు రహస్య పని అంత పేలవంగా ఉంది. కొద్ది సంవత్సరాల్లో లావోస్, కంబోడియాలో అక్రమ బాంబు దాడులకు సూత్రధారిగా ఉన్నాడు. తూర్పు తైమూర్, అనంతరం గాసిప్ పేజీలలో స్థిరపడ్డాడు. కిస్సింజర్ ఖచ్చితంగా యుద్ధ వ్యతిరేక ఉద్యమాన్ని అసహ్యించుకున్నాడు. ప్రదర్శనకారులను 'ఉన్నత-మధ్యతరగతి కళాశాల పిల్లలు' అని కించపరిచాడు. మహిళల పట్ల చాలా తేలికభావం ఉన్నవాడు.

## పక్షి దాడితో తిరిగొచ్చిన విమానం

బెంగుళూరు వెళ్లవలసిన నేపాల్ ఎయిర్‌లైన్స్ విమానం పక్షి ఢీకొనడంతో శనివారం ఖట్మండు త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయానికి తిరిగి రావలసి వచ్చింది. నేపాల్ ఫ్లాగ్ క్యారియర్ ఎ 320 విమానం త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయం (టిఐఎ) వద్ద సురక్షితంగా ల్యాండ్ అయ్యిందని, సాంకేతిక నిపుణులు విమానాన్ని పరిశీలిస్తున్నారని టిఐఎ ప్రతినిధి టెక్నాథ్ సితౌలా తెలిపారు. ఖట్మండు నుంచి మధ్యాహ్నం 1:45 గంటలకు విమానం బయలుదేరింది. 25 నిమిషాల తర్వాత అదే విమానాశ్రయానికి తిరిగి వచ్చింది. తాము పెద్ద శబ్దాన్ని విన్నామని ప్రయాణికులు తెలిపారు. టేకాఫ్ సమయంలో పక్షి దాడికి గురైందని అనుమానిస్తూ ఖాట్మండుకు మళ్లించాల్సి వచ్చిందని సీతౌలా చెప్పారు. ఈ విమానం గరిష్టంగా 180 మంది ప్రయాణీకుల సామర్థ్యాన్ని కలిగి ఉంది.

## నెదర్లాండ్స్ 1,500 మంది పర్యావరణ కార్యకర్తల అరెస్టు




నెదర్లాండ్స్ 1,500 కంటే ఎక్కువ మంది పర్యావరణ కార్యకర్తలను అరెస్టు చేసింది. డచ్ శిలాజ ఇంధన సబ్సిడీలకు వ్యతిరేకంగా పర్యావరణ కార్యకర్తలు ఆందోళన చేస్తున్నారు. హేగ్‌లో రద్దీగా ఉండే రహదారిని ఎక్స్‌టింక్షన్ రెబిలియన్ కార్యకర్తలు, సానుభూతిపరులు దిగ్బంధించారు. కొత్త శిలాజ ఇంధన లైసెన్సింగ్‌ను నిలిపివేయాలని నిరసనకారులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా 1,500 మందికి పైగా అరెస్టు చేసినట్లు డచ్ పోలీసులు తెలిపారు. నగరంలోని ఒక ప్రధాన రహదారిని అడ్డుకున్న కార్యకర్తలను చెదరగొట్టడానికి వాటర్ ఫిరంగిని ఉపయోగించారని, విధ్వంసం సహా ఆరోపణలపై మొత్తం 1,579 మందిని అరెస్టు చేశారని, వీరిలో 40 మందిని విచారిస్తున్నామని పోలీసులు తెలిపారు. అనేక మంది డచ్ ప్రముఖులు నిరసనకారులలో ఉన్నారు.

## కిమ్‌తో చర్చలకు కిషిడా సిద్ధం
### 13 మంది జపనీయుల కిడ్నాప్ విషయం



కిడ్నాప్‌లపై ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్‌ను కలవడానికి సిద్ధంగా ఉన్నానని జపాన్ ప్రధాని ఫుమియో కిషిడా చెప్పారు. 1960, 1970ల్లో అపహరణకు గురైన జపాన్ పౌరుల సమస్యను పరిష్కరించేందుకు ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్‌ను కలవడానికి తాను సిద్ధంగా ఉన్నానని జపాన్ ప్రధాన మంత్రి ఫుమియో కిషిడా శనివారం తెలిపినట్లు మీడియా పేర్కొంది. ఎలాంటి ముందస్తు షరతులు లేకుండా నేరుగా కిమ్ జోంగ్ ఉన్‌ను కలుసుకోవాలని తాను నిశ్చయించుకున్నానని టోక్యోలో ఈ అంశంపై జరిగిన సమావేశంలో కిషిడా చెప్పినట్లు మైనిచి షింబున్ వార్తాపత్రిక తెలిపింది. దశాబ్దాల క్రితం 13 మంది జపాన్ పౌరులను కిడ్నాప్ చేసినట్లు 2002లో ప్యాంగ్యాంగ్ అంగీకరించింది. ఐదుగురు అపహరణకు గురైన వారు, వారి కుటుంబాలు తరువాత జపాన్‌కు తిరిగి వచ్చారు. మిగిలిన వారు మరణించారని చెప్పారు. అయినప్పటికీ, టోక్యో 17 మంది జపనీయులు అపహరణకు గురయ్యారని విశ్వసిస్తోంది. స్థానిక మీడియా ప్రకారం, తిరిగి రాని వారి ఆచూకీ తెలుసుకునేందుకు ప్రయత్నిస్తోంది.